జూలై 2005



Rs. 12 /-

చందమామ


జీ-మేన్
సాహసకృత్యాలను
ఈ సంచికలో చదవండి


G-man


NEW FICTION FOR THE YOUNG

THREE EXCITING BOOKS FROM
TWO RENOWNED WRITERS FOR CHILDREN

MANOJ DAS AND RUSKIN BOND







SPECIAL INTRODUCTORY OFFER
Cover price Rs.50 each. Pay only Rs. 120 for all three books

Jointly Published by

CHANDAMAMA  and  PopulaR prakashan

SPECIAL DISCOUNT OFFER TO SUBSCRIBERS OF CHANDAMAMA

USE COUPON BELOW

I am a subscriber of Chandamama - Subscriber No.. Please send me a set of Legends and Parables. I am herewith sending Rs 120/- by D/D on .... Bank/M.O. Receipt No. .... Issued by ....P.O. in favour of Chandamama India Ltd., 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097.

Name .... Address...

.... Pin ....

Date .... Signature



చందమామ సపుటి: 58 జూలై 2005 సంచిక:7



ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు









SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900

ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 144.00

చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ 'చందమామ ఇండియా లిమిటెడ్'పేరిట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

పిల్లల్ని పిల్లలుగా పెంచుదాం!

కేంద్ర ప్రభుత్వం సంవత్సర కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, ఒక టీవీ ఛానల్ పిల్లల ప్రత్యేక కార్యక్రమం ఒకటి ఏర్పాటు చేసింది. ఆ కార్యక్రమంలో భాగంగా పిల్లల్ని, "భారతదేశ ప్రధాన మంత్రి ఎవరు?" అని అడిగారు. ఒక అబ్బాయి రాష్ట్రపతి పేరు చెప్పాడు. మరో అమ్మాయి కాంగ్రెస్ అధ్యక్షురాలి పేరు చెప్పింది. ఏ ఒక్కరూ సరైన సమాధానం చెప్పలేకపోయారు.

సినీతారల, క్రీడాకారుల పేర్లను అడిగీ అడక్క ముందే టక్కున చెప్పే పిల్లలకు, దేశాన్ని పరిపాలించే ప్రధానమంత్రి పేరు తెలియకపోవడం శోచనీయం!

ఈ దుస్థితికి పిల్లల్ని తప్పు పట్టి ప్రయోజనం లేదు. తప్పంతా ఈనాటి మన విద్యా విధానంలోనే ఉంది. విద్యార్థులకు అవసరమైన దానికన్నా అదనంగానే ఎన్నెన్నో విషయాలను బోధిస్తున్నాం. ప్రధానమైన లోకజ్ఞానం, సృజనాత్మకత, మానవతా విలువలను పెంపొందించుకోవడానికి అవకాశం లేకుండా చేస్తున్నాం. ఇందువల్ల పిల్లలు మరబొమ్మల్లా తయారయ్యే అపాయం ఉంది.

జూన్ నెల వచ్చేసింది. సెలవులు ముగిశాయి. పాఠశాలలు మళ్ళీ ఆరంభమవుతున్నాయి. పిల్లలకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు ఇంత లోకజ్ఞానం కూడా అలవడేలా చేద్దాం. మానవతావిలువలు పెంపొందించుకుని పిల్లలు కేవలం యంత్రాల్లా కాకుండా మనుషుల్లా ఎదగడానికి తగ్గవాతావరణాన్ని కల్పిద్దాం. అదే భావి జీవితానికి పరిపూర్ణతనిస్తుంది. అప్పుడే పిల్లలు ఆదర్శపౌరులుగా పెరిగి దేశాన్ని అభ్యుదయ మార్గంలో నడిపించగలరు.

సంపాదకుడు : **విశ్వం**

Visit us at : http://www.chandamama.org



పాఠకులకు కథల పోటీ (డిసేంబర్)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!



సరైన సలహా

"దేవుడు ప్రత్యక్షమై, 'మీ జీవితం సుఖంగా సాగడానికి ఏదైనా వరం కోరుకోండి,' అంటే మీరేం కోరుకుంటారు?" అని జగన్మోహన అడిగిన ప్రశ్నకు అన్న, "మా తాతయ్యను ఎప్పుడూ మాతోనే ఉంచాలని కోరుకుంటాను," అన్నాడు భయం భయంగా.

అయితే, తమ్ముడు అన్న మాటకు మధ్యలోనే అడ్డుపడుతూ, "తాతయ్యకున్న ఇల్లూ, పొలమూ, నాకే చెందాలని కోరుకుంటాను. తెలివి తేటలతో కష్టపడి పనిచేసి వాటిని మరింత అభివృద్ధి చేసుకుంటాను," అన్నాడు నిర్భయంగా.

ఆ సమాధానాలు విన్న జగన్మోహన, అన్న అమాయకుడూ, భయస్థుడూ అయినప్పటికీ, తనవారి పట్ల ప్రేమాభిమానాలు కలవాడని గ్రహించాడు. ఇక తమ్ముడు ఎవరి సమయంలోనైనా సరే తనకు కావలసిన దాన్ని అడిగి తీసుకునే చొరవ కలవాడనీ, భవిష్యత్తు పట్ల అచంచలమైన విశ్వాసం కలవాడనీ గ్రహించాడు. ఇల్లూ, పొలమూ అలాంటి వాడిపరం చేస్తే, ఆస్తులు పెంచుకోగలడే తప్ప, తన వారిని ఆదుకునే అవకాశం లేదు. అయితే, ఆస్తులన్నీ పెద్ద మనవడి పరం చేస్తే, అతడు అవసరమైనప్పుడు తమ్ముణ్ణి ఆదుకునే అవకాశం ఉంది. అందుకే ఇల్లూ పొలమూ పెద్ద మనవడికి ఇవ్వమని జగన్మోహన మిత్రుడికి సలహా ఇచ్చాడు.

యస్. సుచరిత
ఇం. నెం. 13, ఎస్.బి.ఐ.కాలనీ, గాంధీనగర్
హైదరాబాద్ - 500 080.



ఉత్తమ వైద్యుడు

వల్లభాపురంలో నివసించే ధనాచారి పేరున్న వైద్యుడు. చుట్టుపక్కల గ్రామాల్లో, ఆయనను మించిన వైద్యుడు లేడని ప్రతీతి. ధనాచారికి పిల్లల్లేరు. ఎవరికైనా వైద్యవృత్తి నేర్పుదామని ఉన్నా ఏ విద్య అయినా స్వతహాగా కొంత ఆసక్తీ, అభిలాషా ఉంటే తప్ప, కేవలం నేర్పితే రాదని ఆయన నమ్మకం.

ఇలా ఉండగా–ధనాచారికి దూరపుబంధువైన తిరుమలాచారి, తన కొడుకులిద్దరితో కలిసి వల్లభాపురానికి వైద్యం కోసం వచ్చాడు. అతడికి నగరంలో నగల వ్యాపారం ఉన్నది. కొంత కాలంగా అతడు నారిపుండు వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన కొడుకులు రమణుడు, రాఘవుడు ఇద్దరూ ధనాచారి చేస్తున్న వైద్యవృత్తి పట్ల ఆకర్షితులయ్యారు.

ధనాచారి వైద్యంతో రెండు వారాల్లో తిరుమలాచారి వ్యాధి బాగా తగ్గుముఖం పట్టింది. ఆయన తిరిగి నగరానికి ప్రయాణమవుతూ ధనాచారితో, "అన్నగారూ, తమరు అపర ధన్వంతరులు. అయితే, ఇంత విద్వత్తు, హస్తవాసి అన్నీ మీతోనే ఆగిపోవడం, నాకెందుకో నచ్చడంలేదు," అన్నాడు.

అందుకు ధనాచారి, "నేను చేయగలిగిందేమీ లేదు కదా! కొంతయినా ఈ విద్యపట్ల సహజంగా ఆసక్తి, అనురక్తి ఉంటే తప్ప, ఇతరులకు నేర్పలేం," అన్నాడు.

"నా కొడుకులు రమణుడూ, రాఘవుడూ ఇద్దరికీ వైద్యం పట్ల ఆసక్తివుంది. వాళ్ళను మీ శిష్యులుగా చేసుకోండి," అని కోరాడు తిరుమలాచారి.

తగిన పరీక్ష పెట్టిన తర్వాతే వాళ్ళను శిష్యులుగా స్వీకరిస్తానన్నాడు, ధనాచారి. ఆ జవాబుకు తృప్తిగా తలాడించి తిరుమలాచారి నగరానికి వెళ్ళిపోయాడు.

ఇద్దరిలో రమణుడు తెలివైనవాడు. తొందరగా ఆకళింపుచేసుకునేవాడు. రాఘవుడు నెమ్మదస్తుడు. విషయాన్ని ఒకటిరెండు సార్లు విని నిర్ధారించుకునేవాడు. పది రోజుల పాటు

నందిరాజు పద్మలతాజయరాం



ఇద్దరికీ పలు రకాల ఆకులు, మూలికలు మొదలైనవాటిని పరిచయం చేశాడు, ధనాచారి. తను వైద్యం చేసే విధానాన్ని పరిశీలించమని చెప్పేవాడు.

ఇలా ఉండగా, పక్క ఊరి భూస్వామి గారికి బొత్తిగా అన్నహితమూ పోయిందనీ, కనిపించని రోగమేదో ఆయనను కంగదీస్తోందనీ, ధనాచారి వచ్చి వైద్యం చేయాలనీ కబురు వచ్చింది. ధనాచారి కబురు తెచ్చిన వ్యక్తి దగ్గర మరికొంత సమాచారం రాబట్టాడు. భూస్వామి గారి అజీర్ణవ్యాధికి మందేం వాడాలో చెప్పి, రమణుణ్ణి పంపాడు.

రమణుడు వారం రోజుల పాటు గురువుగారు చెప్పిన మూలికలూ, ఆకులూ నూరి గుళికలు చేసి భూస్వామికి ఇవ్వసాగాడు. ఆయనకు తగ్గినట్లే తగ్గి తిరిగి రోగం తిరగబెట్టింది. రమణుడికేమీ పాలుపోలేదు.

ఈసారి రాఘవయ్య, భూస్వామి వద్దకు వెళ్ళి తాను వైద్యం చేస్తానన్నాడు. సరేనన్నాడు ధనాచారి. ముందుగా ఆయన ప్రతి రోజూ భుజించే ఆహారాన్ని తెప్పించి, పరిశీలించాడు రాఘవయ్య. ఆయన భోజనంనిండా నెయ్యి, నూనెలు గుప్పించబడివున్నాయి. బలవర్ధకమైన అనేక రకాల పదార్థాలు అవసరమైన వాటికన్నా అధికంగా ఉన్నాయి. అసలు లోపం ఎక్కడుందో అర్థమైంది రాఘవయ్యకి.

"అయ్యా! మీరు పథ్యం చేయవలసి ఉంటుంది. పది రోజుల పాటు చింతపండు రసం, చిలికిన మజ్జిగతో కూడిన భోజనం మాత్రమే చేయాలి. అప్పుడే నేను, గురువుగారి ఆజ్ఞగా ఇచ్చే ద్రావకం తమకు ఉపకరిస్తుంది," అన్నాడు రాఘవయ్య వినయంగా.

అలాగేనన్నాడు భూస్వామి. వారం రోజులలోపునే, ఆయన అజీర్ణవ్యాధి తగ్గుముఖం పట్టింది. భూస్వామి ఎంతో సంతోషించి రాఘవయ్యకి ఘనంగా సంభావనలు ఇచ్చి సాగనంపాడు.

రాఘవయ్య తిరిగి వచ్చిన సమయంలో ధనాచారి ఇంటలేడు. రమణుడు, అతణ్ణి అడిగి జరిగినదంతా తెలుసుకున్నాడు. సాయంత్రం ధనాచారి ఇంటికి రాగానే, రమణుడు ఆయనతో, "గురుదేవా! రాఘవయ్య, భూస్వామికి చేసిన వైద్యమేమిటో తెలుసుకున్నాను. శొంఠిపొడి, జీలకర్ర, కాస్త మిరియం, మరి కొంత బెల్లం కలిపి కాచిన కషాయం మాత్రమే! కానీ, నేను మాత్రం తమరు చెప్పిన వైద్యాన్నే చేశాను. అయినా ఫలితం కనిపించలేదెందుకని?" అని అడిగాడు.

"అలాగా!" అంటూ ధనాచారి చిరునవ్వు నవ్వి, "రమణా! వైద్యుడు రోగిని మాత్రమే కాదు, రోగాన్ని కూడా పరీక్షించాలి. రోగానికి మూలకారణమేమిటో తెలుసుకోగలగాలి. భూస్వామి గారికి అతిగా భోజనం చేయడం వల్ల వచ్చిన వ్యాధి. దానికి మందులకన్నా, లంఖణమే బాగా పనిచేస్తుంది. అందుకే రాఘవుడి వైద్యం ఫలించింది," అన్నాడు.

మరునాడు మూలికల కోసం వనంలో తిరుగుతూండగా రమణుడు, రాఘవుడికి ఒక వ్యక్తి స్పృహ లేకుండా పడివుండడం కనిపించింది. చిరిగిన దుస్తులతో బక్కచిక్కి ఉన్న అతణ్ణి చూసి, "ఎవడో బిచ్చగాడు. తిండిలేక సొమ్మసిల్లి నట్టున్నాడు. పద, మనం మన పని చూద్దాం," అంటూ కదలబోయాడు రమణుడు.

"వచ్చిన పని సరే! ఆపదలో ఉన్న ఇతణ్ణి ఇక్కడ ఎలా వదిలిపెట్టి పోగలం," అంటూ రాఘవుడు అతడి ముఖం మీద నీరు చల్లి, స్పృహరాగానే, "రమణా! ఇతణ్ణి ఇంటికి తీసుకుపోయి భోజనం పెట్టిద్దాం. ఇలా పడిపోవడానికి కారణం తిండిలేక పోవడంతో పాటు, మరేదైనా వ్యాధి కూడా వున్నదేమో గురువుగారి చేత పరీక్ష చేయిద్దాం," అని, ఆ వ్యక్తిని ధనాచారి వద్దకు తీసుకువచ్చాడు.

జరిగింది విన్న ధనాచారి, రమణుడితో, "నిస్సహాయ స్థితిలో ఉన్నవాళ్ళ పట్లా, రోగుల పట్లా వైద్యుడికి సానుభూతి వుండాలి. అతడి ఆర్థిక పరిస్థితుల్ని పరిశీలించి డబ్బు తీసుకోవాలి. వైద్యుడు, రోగికి మంచి మిత్రుడిగా, శ్రేయోభిలాషిగా మసలు కోగలిగితే, వృత్తిలో రాణించగలడు," అన్నాడు.

ధనాచారి మాట ముగించగానే, రమణుడు వెలవెల పోతూ, "క్షమించండి, గురుదేవా! వైద్య వృత్తి ద్వారా, వ్యాపారం కన్నా ఎక్కువ ఆర్జించే ఉద్దేశ్యంతో ఇక్కడికి వచ్చాను. మా తండ్రిగారి నగల దుకాణంలో ఒక నగ అమ్మితే వచ్చే లాభం, పదిమందికి వైద్యం చేసినా రానట్లు కనబడుతున్నది. ఈ వైద్య వృత్తి నా మనస్తత్వానికి సరిపోదు, క్షమించండి!" అని సెలవు తీసుకున్నాడు.

రాఘవుడు, ధనాచారి అడుగు జాడల్లో నడిచి, కొంత కాలానికి ఉత్తమ వైద్యుడిగా, గురువు మెచ్చిన శిష్యుడుగా పేరు తెచ్చుకున్నాడు.





అత్యాశ!

కుముద్వతీ రాజ్యం పొలిమేరలో ప్రవహించే కుముదినీ నదీ తీరంలో సుప్రసిద్ధమైన సోమశేఖర ముని ఆశ్రమం ఉండేది. అక్కడ గురుకుల ఆశ్రమాన్ని నడిపే సోమశేఖర ముని శిష్యులకు వివిధ ధ్యాన పద్ధతులను బోధించడంతోపాటు, చిత్రలేఖనంలో కూడా సిద్ధహస్తుడు. మనుషులను చూసి యథాతథంగా చిత్రించడంలో అద్భుతమైన ప్రతిభ కనబరచేవాడు. అందువల్ల కళాభిరుచిగల సంపన్నులు, దూరప్రాంతాల నుంచి వచ్చి ఆయన అడిగిన సొమ్ము చెల్లించి ఆయన చేత తమ చిత్రాలను గీయించుకుని వెళ్ళేవారు.

ముని తను గీసిన చిత్రాలకు ఎక్కువ మొత్తాలు వసూలు చేయడంలో చాలా జాగ్రత్త వహించేవాడు. ఇది పలువురికి ఆశ్చర్యం కలిగించేది. మరి కొందరైతే, "సర్వసంగ పరిత్యాగి అయిన మునికి ఇంత ధనాశ పనికిరాదు," అని చాటుమాటుగా విమర్శించేవారు. ముని వీటన్నిటినీ పట్టించుకోకుండా చిత్రలేఖనం ద్వారా సొమ్ము వసూలు చేయడంలోనే నిమగ్నుడై ఉండేవాడు!

ఇలా ఉండగా ఒకనాడు చక్కగా అలంకరించబడిన ఒక అందమైన గుర్రబ్బండిలో ఆశ్రమానికి వచ్చిన రాజనర్తకి శుభాంగి మునిని సందర్శించి, తన చిత్రపటం గీయించుకోవాలన్నది.

"సంతోషం. క్షణాలలో చిత్రించి ఇస్తాను. అయితే కొంచెం ఎక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది!" అన్నాడు ముని.

"ఆ విచారమే వద్దు. తమరు ఎంత అడిగినా ఇస్తాను. అయినా, ముందుగానే అడుగుతున్నాను. ఎంత కావాలేమిటి?" అని అడిగింది రాజనర్తకి.

"నీ స్థాయికి తగ్గట్టు ఎంత ఇవ్వగలవో నువ్వే చెప్పు," అన్నాడు ముని.

"వంద వరహాలు చాలా?" అని అడిగింది నర్తకి, ముని పరమానందం చెందగలడన్న ఆశతో.

జెన్ కథ ఆధారంగా

"రెండు వందల వరహాలు," అన్నాడు ముని ఏమాత్రం తొణక్కుండా.

ఆ మాటవిని ఒక్క నిమిషం అవాక్కయి పోయిన నర్తకి, వెంటనే తేరుకుని, "మరీ ఎక్కువ మొత్తం. అయినా మునివర్యులకు అంతటి అత్యాశ పనికి రాదు!" అన్నది నిష్ఠూరంగా.

"ఇందులో బేరసారాలకు ఏమాత్రం తావు లేదు. మరో మాట మాట్లాడకుండా అడిగిన మొత్తం ముందు పెడితేనే చిత్రపటం. లేకుంటే వచ్చిన దారినే తిరిగి వెళ్ళవచ్చు," అన్నాడు ముని నిష్కర్షగా.

వచ్చిన పని పూర్తి చేసుకోకుండా తిరిగి వెళ్ళడానికి నర్తకి అహం అడ్డుపడి, ముని అడిగిన రెండు వందల వరహాలు తీసి ఆయన ముందుంచి, "సరే, ఆ పొన్నచెట్టు కింద నిలబడతాను. చిత్రించు," అంటూ వెళ్ళి ఎదురుగా ఉన్న చెట్టు కింద నృత్యభంగిమలో నిలబడింది.

ముని తదేకంగా ఆమెవంక కొంతసేపు చూసి, కుంచెనందుకుని చకచకా చిత్రపటం చిత్రించి ఆమె చేతికిచ్చాడు.

దానిని చూసిన ఆమె, "చిత్రపటం అద్భుతంగా ఉంది. అందులో సందేహం లేదు. అయితే దానిని గీసినందుకు మీరు పుచ్చుకున్న మొత్తం మాత్రం చాలా ఎక్కువ. ఇలా ధనం కూడబెట్టి వెళ్ళేప్పుడు పట్టుకు పోతారా?" అంటూ విసురుగా వెళ్ళి, గుర్రబ్బండిలో కూర్చుని నగరానికి తిరుగు ప్రయాణమయింది.



మరికొన్ని నెలల పాటు ముని దీక్షగా చిత్రాలు గీస్తూ, అలాగే ధన సంపాదన కొనసాగించాడు. అయితే, ఆ తరవాత హఠాత్తుగా చిత్రాలు గీయడం మాని శిష్యులకు జ్ఞానబోధ చేస్తూ, ధ్యాన పద్ధతులు నేర్పడం ప్రారంభించాడు. ఆ సంగతి తెలిసి, అయనలో హఠాత్తుగా వచ్చిన ఈ మార్పుకు కారణం ఏమిటో తెలుసుకోవాలన్న కుతూహలం కొద్దీ రాజనర్తకి ఒకనాడు ఆశ్రమానికి బయలుదేరింది.

కిందటిసారి వచ్చినప్పుడు రాళ్ళు రప్పలతో ఎత్తు పల్లాలుగా ఉన్న ఆశ్రమానికి వెళ్ళే బాట ఇప్పుడు చదును చేయబడి ఉండడంతో ఆమె ప్రయాణం హాయిగా సాగింది. ఆరోజు వైశాఖ పౌర్ణమి.

ఆశ్రమ ప్రాంగణంలో పెద్ద మంటపం ఉండడం చూసి ఆమె ఆశ్చర్యం చెందింది. మంటపంలోపల శిష్యులనూ, భక్తులనూ ఉద్దేశించి సోమశేఖర ముని ప్రధాన శిష్యుడు ఉపన్యసిస్తున్నాడు:

"ధ్యాన మందిరం నిర్మించాలని ఎంతగానో ప్రయత్నించి, అది నెరవేరకుండానే తన గురువుగారు ప్రకాశానంద స్వాములు పరమపదించడంతో, ధ్యాన మందిర నిర్మాణాన్ని తన లక్ష్యంగా పెట్టుకుని, మన గురువర్యులు సోమశేఖర ముని నిర్విరామంగా కృషి చేశారు. స్వార్థపరుడనీ, ధనాశాపరుడనీ తనను లోకులు కాకుల్లాపొడిచినా బాధపడలేదు. తనకు తెలిసిన చిత్రలేఖనం ద్వారా స్వయంగా ధనార్జన చేసి గురువుగారి కోరికను నెరవేర్చారు. భావితరాలకు మహోపకారం చేసి, తపస్సు చేసుకోవడానికి అరణ్యానికి వెళ్ళిన మహానుభావుడాయన. ఆయన కారణంగానే ఆశ్రమానికి ఈరోజు చక్కని బాట ఏర్పడింది. మనమందరం ఆయనకెంతో రుణపడి ఉన్నాం!''

ఆ మాటలు వినగానే రాజనర్తకి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. మునివర్యులను అపార్థం చేసుకున్నందుకు నొచ్చుకుని, మనసులోనే క్షమాపణలు చెప్పుకున్నది. ఆ తరవాత తన కంఠహారాన్నీ, చేతులకు పెట్టుకున్న బంగారు మురుగులనూ తీసి, ధ్యానమందిరానికి కానుకగా సమర్పించి, ప్రశాంత చిత్తంతో నగరానికి తిరుగు ప్రయాణమయింది.





భల్లూక మాంత్రికుడు

21

[కాళీవర్మ సొరంగ మార్గాన పోయి, బైరాగుల నుంచి మంత్రదండాన్ని తీసుకున్నాడు. తరవాత అందరూ సొరంగ మార్గం గుండా వెళ్ళి అడ్డుగా ఉన్న పలకను తొలగించి జితకేతురాజుగారి ఉద్యానవనంలో ప్రవేశించారు. ఆ సమయంలో అక్కడికి రాజూ, మాయామర్కటులు వచ్చారు. రాజు, బైరాగులను అక్కడికెందుకొచ్చారని ప్రశ్నించగా, గురుబైరాగి మంత్రదండం, సుబ్బిశెట్టి, అంటూ అరవసాగాడు. -తరవాత]

గురుబైరాగి చెప్పదలిచిందేమిటో అర్థంకాక రాజు జితకేతుడు కోపంగా, "ఒరే, సన్యాసీ వెధవా, నీ వాగుడేమిటి? మంత్రదండం ఎక్కడ? సుబ్బిశెట్టి ఎవరు?" అని అడిగాడు.

గురుబైరాగి కొంచెం స్థిమితపడి, "మహారాజా, బైరాగినైన నన్ను, సన్యాసి అని అవమానపరచకండి," అన్నాడు.

రాజు ఆ జవాబుకు చిరాకుపడుతూ ఏదో అనబోయేంతలో, మాయామర్కటుడు కోపంగా పళ్ళు కొరికి, "ఒరే, దొంగ బైరాగీ! అట్టే మాటలు పెంచక, సంగతేమిటో చెప్పు, నా నుంచి ఎవరో దొంగిలించిన మంత్రదండాన్ని నువ్వెక్కడైనా చూశావా?" అని అడిగాడు.

గురుబైరాగి, తన శిష్యుల కేసి తల తిప్పి, "ఒరే, శిష్యపిశిష్యుల్లారా! ఇతగాడేనా కొత్తగా చంద్రశిలా నగరానికి అమాత్యుడైన మర్కటుడు?" అన్నాడు.

"అవును గురో, అవును! ఈయనే మర్కటామాత్యుడు!" అన్నారు శిష్యబైరాగులిద్దరూ.

మాయామర్కటుడు బైరాగిని కత్తితో కొట్టబోయినవాడల్లా తమాయించుకుని, తోకతో ఛెళ్ళుమంటూ కొట్టి, "ఒరే, వెంటనే



"నువ్వు చూసిందేదో చెప్పకపోయావో, ఈసారి కత్తితో నీ తల నరికేస్తాను," అన్నాడు.

మర్కటుడి తోకదెబ్బకు గురుబైరాగి కింద పడిలేచి, ఒళ్ళు దులుపుకుంటూ తన శిష్యుల కేసి చూశాడు. పెద్ద శిష్యుడు విచారంగా ముఖం పెట్టి, "గురో, నిజం చెప్పెయ్యండి, నగర ఉత్తరద్వారం దగ్గరున్న ధర్మసత్రం ఎదటి, మూడంతస్తుల భవంతి యజమాని సుబ్బిశెట్టి దగ్గర గదా, మనం ఆ మంత్రదండాన్ని చూసింది," అన్నాడు.

గురుబైరాగి మాట్లాడబోతున్నంతలో మాయామర్కటుడు కిచ కిచ మంటూ నవ్వి, "ఒరే, మతిమాలిన వెధవా, ఇంకా మీ గురు మాచెప్పేదేమిటి, సంగతంతా నువ్వే చెప్పావు గదా? రాజా! వెంటనే భటులను ఆ శెట్టి ఇంటికి పంపి, ఆ మంత్రదండాన్ని తెప్పించు," అన్నాడు.

ఈసారి రాజు చప్పట్లు చరచగానే భటుడొకడు అక్కడికి వచ్చాడు. రాజు వాడికి బైరాగులను చూపిస్తూ, "ఒరే, వీళ్ళవెంట మరి కొందరు భటులతో పోయి, మన నగరం వాడైన సుబ్బిశెట్టితో పాటు మంత్రదండాన్ని కూడా లాక్కురండి," అన్నాడు.

భటులు, బైరాగులను అదిలించి అక్కడి నుంచి తీసుకుపోతున్నంతలో, ఈసారి కోట గోడల అవతలి నుంచి శంఖనాదం చెవులు దిబ్బెళ్ళు పడేలా వినిపించింది. వెంటనే మాయా మర్కటుడు ఒకగెంతు గెంతి జితకేతరాజుతో, "ఆహా, రాజా! ఆ శంఖనాదం చేసు మహాను భావుడు నా గురువైన విద్యాధరుడు! ఆయన మన శత్రువైన భల్లూక మాంత్రికుడితోపాటు, రాజు దుర్ముఖుణ్ణీ, కాశీవర్మ, ఉగ్రదండ రాక్షసులనూ హతమార్చుతాడు. నువ్వు [illegible]ణాలమీద చక్రవర్తివి కాబోతున్నావు" అంటూ కోటగోడ కేసి బయలుదేరాడు.

రాజు జితకేతుడు మర్కటుడి భుజం పట్టుకు ఆపి, "నా సైనికులూ, సామంతు సూర్యభూపతీ; ఆ ఉగ్రదండ రాక్షసుడూ, భల్లూక మాంత్రికుల నుంచి కోటను ఎంత కాలమని కాపాడగలరు! నువ్వు కూడా వెంట లేక పోతే నాకు సలహాలివ్వగల వాళ్ళు ఎవరూ లేరు గదా? మంత్రి జీవగుప్తుణ్ణి అవమానించి పంపటం పొరబాటుగా తోస్తున్నది," అన్నాడు.

"రాజా, నీ కొచ్చిన ప్రాణభయం ఏమీ లేదు, చింతించకు," అంటూ మాయా మర్కటుడు, కోటగోడ మీదికి పరిగెత్తాడు.

పైన పొదల చాటున దాగివుండి, అప్పటి వరకూ అంతా గమనిస్తున్న కాశీవర్మ, ఇదే



ముంచి అదను అనుకుంటూ రాజు కేసి బయలుదేరబోతున్నంతలో అక్కడికి సామంత సూర్యభూపతి ఆయాసపడుతూ పరుగు పరుగున వచ్చి, "మహారాజా, నేనిప్పుడే బయలుదేరి, నా సొంత కోటకు పోతున్నాను. ఒక రాక్షసుడూ, శంఖం ఊదుతూ తన శిష్యుడితో వచ్చిన ఒక మాంత్రికుడూ, కోట ద్వారాలు పగలకొట్టి లోపల ప్రవేశించాలని చూస్తున్నారట! లోపల నా భార్యా, కుమార్తే, కొద్దిమంది సేవకులూ తప్ప, మరెవరూ లేరు," అన్నాడు.

రాజు జితకేతుడు ఆశ్చర్యపోతూ, "ఒక రాక్షసుడూ, మాంత్రికుడైన భల్లూకుడూ నా కోట మీద దాడికి వచ్చారు. మరొక మాంత్రికుడూ, రాక్షసుడూ ఏమిటి?" అన్నాడు.

ఆ ప్రశ్నకు ఏమని జవాబివ్వాలో తోచక సామంత సూర్యభూపతి దిక్కులు చూస్తూండగా, పైలపొదల చాటునుంచి కాళీవర్మ బయటికి వస్తూ, "మహారాజా, ఈ క్షణంలో నేను మీకు శత్రువును కాదు, కత్తి దూయకండి. మీరెంత నిస్సహాయ స్థితిలో ఉన్నారో, మీకన్నా నాకెక్కువ తెలుసు. మీ మాయా మర్కటుడు కోట గోడ దూకి బయటికి పోవటం, తమరు గమనించినట్టు లేదు," అన్నాడు.


రాజు జితకేతుడు నివ్వెరపోయి, "నీవు కాళీవర్మవు కాదా? లోగడ నీకేగదా నేను శిరశ్ఛేద శిక్ష విధించింది?" అన్నాడు.

ఆ ప్రశ్నకు కాళీవర్మ నవ్వి, "అది ఏనాటి మాట! అప్పుడు మీరు రాజునన్న అహంలో ఉన్నారు, ఇప్పుడు తీరని చిక్కుల్లో తలమునకలై కొట్టుమిట్టాడుతున్నారు," అన్నాడు.

రాజు జితకేతుడు, సామంత సూర్యభూపతి కేసి చూస్తూ, "కాళీవర్మా! ఈ సూర్యభూపతి మరెవరో రాక్షసుడూ, మాంత్రికుడూ అంటూ చెపుతున్నాడు. ఈ గందరగోళమంతా ఏమిటి? ఇద్దరు మాంత్రికులూ, ఇద్దరు రాక్షసులూ?" అన్నాడు.

"మహారాజా, ఈ గొడవలన్నిటికీ కారణం ఇద్దరు మాంత్రికుల మధ్య చెలరేగిన పగా, వైరం. వాళ్ళు బ్రహ్మమిత్రానది జన్మస్థానానికి దాపులనున్న, ఒక పురాతన ఆలయంలోని భల్లూకేశ్వరికి భక్తులు. ఒకడు భల్లూకపాదుడు. వాడి శిష్యుడైన భల్లూక మాంత్రికుడే మన ప్రాంతాలకు వచ్చినవాడు. రెండవవాడు మృత్యుమిత్రుడనే తాంత్రికుడు. వాడి శిష్యుడే తమ మాయామర్కటుడు.

ఇక రాక్షసులిద్దరూ అన్నదమ్ములు. ఉగ్రదండుడనేవాడు మాతో ఉన్నాడు. వాడి



అన్న అయిన కాలదండుణ్ణి, ఆ తాంత్రిక వ్యాఘ్రుడు బందీగా పెట్టుకున్నాడు. అదీ సంగతి!'' అన్నాడు కాళీవర్మ.

అంతలో సామంత సూర్యభూపతి, ''మహారాజా, ఆ తాంత్రికుడే తన బందీ అయిన రాహువుణ్ణి వెంట బెట్టుకుని, నా కోట మీదదాడికి వచ్చి ఉంటాడు. సేలమూర్తి తపోదర్శనం చేసుకుంటాను,'' అంటూ అక్కణ్ణించి వేగంగా వెళ్ళిపోయాడు.

రాజు జితకేతువు దిగాలు పడిపోతూ, కాళీవర్మతో, ''కాళీవర్మా! ఇప్పుడు నువ్వేం చెయ్యబోతున్నావు? ఒకే, ఒక చేతిలో మంత్రదండం ఉన్నది; రెండవ చేత్తో ఒర నుంచి కత్తి దూయగలవు. ఇంతకూ నువ్వు నామీద దేన్ని ప్రయోగించబోతున్నావు?'' అన్నాడు.

కాళీవర్మ మంత్రదండాన్నీ, ఒర నుంచి కత్తినీ లాగి దాన్ని, కిందపడవేస్తూ, ''మహారాజా, నేను ఈ రెండింటిలో దేన్నీ తమ మీద ప్రయోగించబోవటం లేదు. ఇప్పటి పరిస్థితుల్లో రాజ్యాన్ని మాంత్రికుల నుంచీ, రాహువుల నుంచీ కాపాడవలసిన బాధ్యత నా మీద కూడా ఉన్నది,'' అన్నాడు.

రాజు జితకేతువు ఆ మాటలకు చాలా సంతోషించి, కింద పడివున్న కాళీవర్మ కత్తిని స్వయంగా చేతికి తీసుకుని, కాళీవర్మకు ఇవ్వబోతున్నంతలో దాపులనున్న సొరంగ మార్గం నుంచి ముందు రాజు దుర్ముఖుడూ, వెనకగా భల్లూక మాంత్రికుడూ పైకి వచ్చారు.

దుర్ముఖుడు భీకరంగా ఒక కేక పెట్టి, కత్తి దూసి, ''కాళీవర్మా, నీకేమైనా హాని జరిగి వుంటుందేమో అనుకున్నాను. సరే, ఈ రాజు జితకేతుణ్ణి ఇంకా ప్రాణాలతో ఉండనిచ్చావేం? ఇదుగో, నా కత్తికి బలిచేయబోతున్నాను,'' అంటూ జితకేతుడికేసి దూకాడు.

కాళీవర్మ చప్పున దుర్ముఖుడి కత్తికి తన కత్తిని అడ్డు పెట్టి, ''రాజా దుర్ముఖా! తొందర పడకు. ఈ జితకేత రాజుగారి వంశానికి సేవ చేస్తూ, యుద్ధంలో నా తండ్రి మరణించాడు. ఆ సంగతి మరిచి, ఇప్పుడీ మహారాజును చంపటం పాపకారణం అవుతుంది,'' అన్నాడు.

దుర్ముఖుడు కోపంగా ఏదో, అనబోయేంతలో భల్లూక మాంత్రికుడు చప్పున వంగి కిందపడివున్న మంత్ర దండాన్ని చేతికి తీసుకుంటూ, ''కాళీవర్మా, బాగా చెప్పావు. నా గురువైన భల్లూకపాదుడి ప్రబలవిరోధి తాంత్రిక వ్యాఘ్రుడు, రాహువు కాలదండుణ్ణీ, తన సేవకుడైన జంబుకేశ్వరుణ్ణీ వెంటపెట్టుకుని, ఈ ప్రాంతాలకు వచ్చాడు.

అంటే, వాడేదో నాగ్రు మకు హాని కలిగించే వచ్చి మాటాడని నా అనుమానం. మనం భల్లూకపాదపర్వతాలకు వెళ్ళాలి,'' అన్నాడు.


''మనం అటు వెళితే, ఇక్కడ ఆ తాంత్రికుడి ఆగడాలు ఆపటం ఎట్లా? వాడు సామంత సూర్యభూపతి కోటవైపు దాడికి వెళ్ళినట్టు తెలిసింది. కోటలో పెద్ద సైన్యం అంటూ ఏమీ లేదు,'' అన్నాడు కాళీవర్మ.

భల్లూకమాంత్రికుడు విసుక్కుంటూ, ''ఆ సంగతులన్నీ సొరంగ మార్గంలో ప్రవేశించే ముందు, తన కోట కేసి పోతున్న సూర్యభూపతి చెప్పగా విన్నాను. మనం ఈ రాజులా, సామంతులా గొడవల్లో ఎందుకు తల దూర్చాలి?'' అన్నాడు.

కాళీవర్మ కోపంగా మాంత్రికుడి కేసీ చూస్తూ, ''ఈ రాజ్యంలో పుట్టి పెరిగిన వాణ్ణి, ముందు ఈ రాజ్యం, దాని పాలకుల క్షేమం చూడకుండా, ఎక్కడో కొండల్లో ఉన్న ఒంటరి మాంత్రికుల సహాయానికి పోవటం, ఏమాత్రం ధర్మం అనిపించుకోదు,'' అన్నాడు.

ఆ జవాబుకు భల్లూకమాంత్రికుడు వెలవెలపోతూ, ''శిష్యా కాళీ, నువ్వు క్షణాల మీద చాలా మారిపోయావు. మంత్రదండం తెచ్చిన వాళ్ళకు అర్ధ రాజ్యం, తన దత్తు కుమార్తెనూ ఇస్తానన్న ఈ జితకేతు రాజు మాటలు నమ్మి మోసపోకు,'' అన్నాడు.

''ఇందులో అర్ధరాజ్యం, రాజకుమార్తెతో వివాహం అన్న ప్రసక్తేలేదు. మంత్రదండం ఇచ్చింది మహారాజుగారికి కాదు; నీకు గదా?'' అంటూ కాళీవర్మ రాజు జితకేతుడి కేసీ చూశాడు.



రాజు జితకేతుడు ఒకసారి తలపై ప, ''ఇక్కడమున్న రాజు దుర్ముఖుడూ వాళ్ళ సివు ంలో...'' అంటున్నంతలో రాక్షసుడు ఉగ్రదండుడు రాతిగద పైకెత్తి భీకరంగా అరుస్తూ సొరంగం నుంచి బయటికి వచ్చి, ''రాజు దుర్ముఖుడే కాదు, నేనూ ఉన్నాను. అదుగో, తలారి భల్లూకుడు కూడా వస్తున్నాడు. రాజా, ఆ చెప్పబోయేదేదో మా అందరి సమక్షంలోనూ చెప్పు!'' అన్నాడు.

రాజు జితకేతుడు, ఉగ్రదండుణ్ణి చూసీ, ''నాకు సంతానం లేదు, నా తరవాత రాజ్యానికి ఎవర్ని వారసుడుగా పెట్టి పోదామా అని ఆలోచిస్తున్నాను. అనుకోకుండా ఇప్పుడు మంచి అవకాశం లభ్యమైంది. సామంతు సూర్యభూపతి కుమార్తె నా దత్తురాలు. ఆమెను కాళీవర్మకిచ్చి వివాహం చేస్తాను. నా తరవాత ఈ చంద్రశిలానగరం రాజ్యానికి అతడే రాజు!'' అన్నాడు.

భల్లూకవూ ంత్రికుధు , ''జై భల్లూక పాదగు రో!'' అంటూ పేద్దగా ఒక కేక పేట్టి, ''సాధ్యాసాధ్యాలు వదిస్తున్నారు . ఆ దు ర్మా ర్గుధు తాంత్రికవి ద్రు ధు ఈసిరికి సిూ ర్య భూపతి ఏకైక పుత్రికను చెరపట్టి, తన స్థావరం అయ్యి న కొండ ప్రాంతాలకు బయ లు దేరి మూటాధు . వాడికి ఎంతోకాలంగా భల్లూకే శ్వరికి ఒక పై జారిణిని సింపాళ్ళు ంచాలని ఆశగా మున్నది,'' అన్నాధు .

''అది నేను జీవించిమూడగా ఆ తాంత్రి కుడికి సాధ్యంకాధు !'' అంటూ కాళీవర్మ కత్తి ధూ శాధు .


'నేనూ , అదే ప్రితిజ్ఞ చేస్తున్నాను , కాళీ!'' అంటూ రా సిు ధు ఉగ్రదండు ధు రాతిగద పైకెత్తాడు.

భల్లూక వూ ంత్రికుధు చిన్నగా నవ్వి, ''మీ ప్రతిజ్ఞలు నెరవేరాలనే నేనూ కోరు కుంటు న్నాను . ఉగ్రదండా! వినిలోవినిగా ఆ తాంత్రిక వి ధ్యావి ద్రు ణ్ణించి, నీ అన్న కాల దండ్రు ణ్ణి కూడా రొంచు కో. అతడికేవో వు ంధు వూ కులతో వు తిపాగొట్టి ఆ తాంత్రికుధు నవ్మిన బంటు లా ఉపయోగించుకుంటు న్నాధు . సిరే, ఇక వస్తాను !'' అంటూ సొరంగ వూ ర్గం కేసీ బయ లు దేరాధు .

భల్లూక వూ ంత్రికుధు సొరంగ వూ ర్గాన్ని చేరబోతు న్నంతలో, ఒక పోద చాటు నుంచి తలారిభల్లూకుధు , ''దిరిసేనవన భైరవా!'' అంటూ గండ్రగొడ్డలి ఎత్తి, అతడి వు ంధు ధూ కి, ''వూ ంత్రిక భల్లూకా! నీ వు ంత్ర దండం కారణంగా సిగం భల్లూకంగా వూ రిన, ఈ నగర తలారి వూ టేవి టి? నువ్వు, నేనూ , నీ గు రువై అందరం భల్లూకనావూ లతో పేద్ద గందర గోళానికి కారణం అయ్యా యం. నన్ను తిరిగి వు నిషిగా వూ ర్చ స్తావా లేక ఈ ఙవే ఈ గంఢ్ర గొడ్డలితో తలనరకవు ంటావా?'' అన్నాధు .

భల్లూక వూ ంత్రికుధు గడగడ లాడి పోతూ , ''నువ్వు తలారి భల్లూకుడివి కాధు ; ఈ నగర ప్రిధాన తలారివి! పొళ్ళు , దిరిసేన వనంలో శిపిడిన వాళ్ళ తలలు నరు కు!'' అంటూ వు ంత్రదండంతో తలారిభల్లూకుడి తల మీంద వె ల్లగా మ్మూ ధు సార్ల కొట్టి, మెరుపు వేగంతో అక్కడి సొరంగంలోకి దిగి పొయ్యా ధు . -(వు గింపిూవచ్చే సించికలో)






బేతాళ కథలు

యువరాజు నిర్ణయం

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపైనుంచి శవాన్నిదించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, నీ కనుసన్నలతో అందరినీ శాసించగల చక్రవర్తివై ఉండి కూడా, ఈ శ్మశానంలో, అర్ధరాత్రి సమయంలో సామాన్యుడిలా సంచరిస్తూ ఎందుకిలా శ్రమపడుతున్నావో అర్థం కావడం లేదు. అహంకారులైన రాజులు కొందరు మోహావేశానికిలోనై, విజ్ఞుల హితవాక్యాలను పెడచెవిని బెట్టి, ఉచితానుచితాలు విస్మరించి, ఉన్మాదుల్లా ప్రవర్తిస్తూ ఉంటారు. నువ్వూ ఆ కోవకు చెందినవాడివేమో అన్న అనుమానం కలుగుతున్నది. నీకు తగు హెచ్చరి




కగా ఉండేందు కు, ఒకానొక రాకుమా రి సౌంద ర్యాన్ని చూసి వెర్రి వు రచి, శ్రేయో భిలాషు లూ, విజ్ఞులూ అయి న పెద్దలు వారిస్తున్నా విన కుండా, తన ప్రాణాన్నే పణంగాపెట్టి, ఆమెను వివాహమా డడానికి సిద్ధపడిన దినకరవర్మ అనే యువరాజు కథ చెబుతాను, శ్రమ తెలియ కుండా, విను," అంటూ ఇలా చెప్పసాగాడు:

సంజీవనీ రాజ్యాన్ని పాలించే కమ ల భద్రు డి ఏకైక సంతానం దినకరవర్మ. క్షత్రి యోచితమైన యుద్ధవిద్యలతో పాటు, ఇతర శాస్త్రాలను అభ్యసించి, ఇరవైయేళ్ళ ప్రాయా నికే అతడు తండ్రిని మించినతనయు డిగా పెద్దల ప్రశంసలు పొందాడు. త్వరలో కుమా రు డికి పట్టాభిషేకం చేసి, రాజ్యపాలనాభారం నుంచి విశ్రాంతి తీసు కోవాలని ఆలోచించ సాగాడు మహారాజు.

ఆ సమ యంలో ఒకనాడు ఉషాపుర రాజ్యం నుంచి రంజితశర్మ అనే దూ త రాజ దర్శనానికి వచ్చాడు. కొలు వుదీరివున్న రాజు పక్కనే ఠీవిగా కూర్చుని వున్న యువరాజును చూసి పరమానందం చెందిన, రంజితశర్మ రాజుతో, "మహారాజా, యు వరాజు దినకర వర్మకు తన కుమార్తె మధూలికనిచ్చి వివాహం చేయ డానికి ఉషాపుర మ హారాజు అభిలషిస్తు న్నారు. ఆ విషయా న్ని తమ తో మ నవి చేయ మ న్నారు. మా రాకుమా రి చిత్రపటాన్ని వీక్షిం చండి," అంటూ సంచీలో నుంచి మధూ లిక చిత్రపటాన్నీ, జాతక చక్రాన్నీ తీసి మహా రాజుకు అందించాడు.

మ హారాజు చి త్రపటంలోని మ ధూ లిక అద్భుత సౌందర్యాన్ని చూ సి అబ్బురపడ్డాడు. చెవికు చారడేసి కళ్ళతో, సంపెంగి నాశికతో, చిరు దరహాసంతో బంగారు బొమ్మలా మెరిసే మ ధూ లిక. ఆయ న చిత్రపటాన్ని కొంతసేపు పరిశీలనగా చూ సి, కుమా రు డికి అందిం చాడు. ఆ తరవాత జాతక చక్రాన్ని పరిశీలించ మ ని ఆస్థాన జ్యోతిష్కుడికి ఇచ్చి, మ ధూ లిక చిత్రపటాన్ని రెప్పవేయకుండా చూస్తున్న తన కుమా రు డి కేసి మందహాసంతో చూ డ సాగాడు.

మ ధూ లిక జాతక చక్రాన్ని కొంతసేపు జాగ్రత్తగా పరిశీలించిన ఆస్థాన జ్యోతిష్కుడు దీర్ఘంగా నిట్టూర్చి, "క్షమించండి, మహా రాజా! మ న యు వరాజు మ ధూ లికను వివాహ మా డితే, వివాహమైన నెలరోజుల్లో ఆయన సర్పగుడుతో మ రణించక తప్పదు," అన్నాడు విచారంగా.



ఆ మాట విని యువరాజు ఒక్క క్షణం దిగ్భ్రాంతి చెందాడు. వెంటనే తేరుకుని, "మరణం అనివార్యమైనప్పుడు అది ఏదో రూపంలో రాకతప్పదు. జాతకం నెపంతో అద్భుత సౌందర్యరాశిని వదులుకోవడం వివేకం కాదు," అన్నాడు చిరాగ్గా.


మహూలిక అందం యువరాజును బాగా ఆకట్టుకున్నదని గ్రహించాడు మహారాజు. మంత రంజిత శర్మకు ఏమి చేయాలో పాలు పోక, "త్వరలో ఏ నిర్ణయమూ తెలియ జేయండి, ప్రభూ," అని చెప్పి రాజుకు నమస్కరించి అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

కొన్ని రోజులు గడిచాయి. ఒకనాడు దినకర వర్మ వేటకు అడవికి వెళ్ళాడు. మధ్యాహ్నం వరకు వేటాడి అలిసిపోయిన యువరాజు, ఒక కొలను ఒడ్డున పరివారంతో సహా భోజనాదికాలు ముగించి, పక్కనే ఉన్న ఒక పెద్ద మర్రిచెట్టు కింద విశ్రాంతి తీసుకోసాగాడు. యువరాజు కనురెప్పలు నిద్రాభారంతో మూతలు పడుతూండగా, ఆ మర్రిచెట్టు కొమ్మపైన ఆహారం కోసం పొంచివున్న పెద్ద కొండచిలువ, హఠాత్తుగా యువరాజు మీదికి దూకి, క్షణంలో శరీరాన్ని చుట్టేసింది. ఆ భీకర దృశ్యాన్ని చూసి భటులు భీతితో హాహాకారాలు చేశారు. చిలువను చంపి యువ రాజును ఎలా రక్షించుకోవాలో తెలియలేదు. చిలువపై గురిపెట్టే కత్తిదెబ్బ, పొరబాటున యువరాజు శరీరానికి తగిలితే ఏం చెయ్యాలో తెలియక కొట్టుమిట్టాడ సాగారు.

అంతలో ఎక్కడినుంచో ఒకదాని వెనక ఒకటిగా దూసుకు వచ్చిన ఐదు బాణాలు కొండ చిలువ శరీరాన్ని ఛిద్రం చేశాయి. చిలువ యువరాజును వదిలిపెట్టి నేలమీద గిలగిలా కొట్టుకుని ప్రాణం విడిచింది. యువ రాజుకు ప్రాణగండం తప్పినందుకు భటులు పరమానందం చెందారు.

కొంతసేపటికి ఒక అందమైన రథం అక్కడికి వచ్చి ఆగింది. చేతిలో విల్లంబులతో వీరనారిలా వున్న ఒక సౌందర్యరాశి రథం నుంచి దిగింది. కొంతమంది యువతులు ఆమె వెంట అక్కడికి వచ్చారు.

తన మృత్యుముఖం నుంచి బయటపడ డానికి ఆ యువతి ధనుర్విద్యాకౌశలమే కారణం అని గ్రహించిన యువరాజు, ఆమె కేసి కృతజ్ఞతగా చూశాడు. కొన్నాళ్ళ క్రితం చిత్రపటంలో చూసిన మహూలిక పోలికలు ఆ యువతిలో కనిపించాయి.



''నేను ఉషాపతి యువరాణి మధూలి కను. చెలికత్తెలతో వనవిహారానికి వచ్చిన నాకు, అనుకోకుండా మిమ్మల్ని సర్పం నుంచి రక్షించే అవకాశం లభించింది. ఇంతకూ తమరు,'' అంటూ అర్థోక్తిలో ఆపింది ఆ యువతి.

''నేను సంజీవినీపుర యువరాజు దిన కరవర్మను. చిలువ బారినుంచి రక్షించి నందుకు కృతజ్ఞతలు!'' అన్నాడు యువరాజు మందహాసం చేస్తూ.

వెంటనే మధూలిక సిగ్గుతో తలదించుకు న్నది. తరవాత ఇద్దరూ కొంతసేపు ఒకరి నొకరు చూసుకుని, వక్షణంగా తమ తమ రాజ్యాలవైపు తిరుగు ప్రయాణమయ్యారు.


చిలువబారిన పడ్డ తన కుమారుడు అదృష్టి వశాత్తు బయటపడినప్పటికీ, యువరాజు మధూలికను వివాహమాడితే సర్పగండం తప్పదన్న ఆస్థాన జ్యోతిష్కుడి హెచ్చరిక గుర్తుకు రావడంతో మహారాజు ఆందోళనకు గురయ్యాడు.

వారం రోజులు గడిచాక, ఒక నాటి సాయం కాలం వేళ దినకరవర్మ విదూషకుడితో కలిసి ఉద్యానవనంలో విహరించసాగాడు. పూర్ణ శశి సౌందర్యాన్ని తిలకిస్తూ ముందుకు వెళ్ళిన యువరాజు, అశోకవృక్షం కింది ఎండు టాకుల మధ్య దాగివున్న తాచు పామును గమనించకుండా, దాని తోక మీద కాలు వేశాడు. తాచు బుస్సున పడగెత్తి, యువ రాజు పాదంపైకాటు వేసి జరజరా వెళ్తూ ఉంటే, ఖడ్గంతో దాని తలను తెగనరికాడు యువరాజు.

విదూషకుడు పెట్టిన కేకలకు భటులు పరిగెత్తుకు వచ్చారు. సంగతి తెలిసిన ఆస్థాన వైద్యుడు హుటాహుటిగా వచ్చి, యువ రాజుకు విషం హరించే గుళికలు ఇచ్చి, ప్రాణాపాయం నుంచి కాపాడాడు.

ఈ సంఘటనతో మహారాజుకు ఆస్థాన జ్యోతిష్కుడి హెచ్చరిక గుర్తుకు రావడంతో, మధూలికను వివాహమాడితే యువరాజుకు సర్పగండం తప్పదేమో అన్న భయం పట్టు కున్నది.

మరో పది రోజులు గడిచాక, ఒకనాటి రాత్రి యువరాజు భోజనం ముగించి నిద్రకు ఉపక్రమిస్తూ, పరిచారిక తెచ్చి పెట్టిన క్షీర పాత్రను అందుకోబోతూ, అది జారికింద పడ డంతో పాలు కాస్త నేలపాలయ్యాయి. పక్కనే వున్న పెంపుడు పిల్లి ఒక్క గెంతున వెళ్ళి, ఆ



పాలను తాగి వు రు ఁణవే గిలగిలా తన్ను కుంటూ ప్రాణాలు వి డిచింది. ఆ స్థాన వైద్యుడు పాలను పిరీ ించి, అందు లో అతి భయంకరమైన తాచుపాము విషం కలు పి బడిందని నిర్ధారించాడ్రు.

ీరపాత్రను తెచ్చిపెట్టిన పిరిచారికను అరా తీయగా, అమె శత్రుదేశపు గూఢచారిణి అనీ, యు వరాజును అంతం చేయు డానికి అంతఃపురంలో ఇటీవలే పిరిచారికగా ప్రవే శించిందనీ తెలియు వచ్చింది. అపె ను కారా గారంలో బంధించార్రు.

ఇది జరిగిన కొన్నాళ్ళకు ఉషాపురి నుంచి రంజితశర్మ వచ్చి, కొలు వుతీరి ఉన్న వు హా రాజును దర్శించి, యు వరాజు వు ధూ లికల వివాహ ప్రసక్తి తెచ్చాడు.

ఆ వూ టవినగానే వు హారాజు వు ండిపడి, ''యు వరాజు వు ధూ లికను వివాహ వూ డే ప్రసక్తే లేదు. ఏ ము హూ ర్తాన వు ధూ లికతో వివాహ ప్రసక్తి తెచ్చావో ఏమో, ఆ నాటి నుంచి యు వరాజుకు వరుసగా మూ డు సిర్పగండాలు దాపురించాయి. ఏదో దైవానుగ్రహం వల్ల ప్రాణాలతో బయ్ర ట పడ్డాడ్రు. ఇక అపు హాతల్లి వూ చిరంజీవిని వివాహివూ డి కోటలో అడు గు పేడితే అత డి గతి ఏవు వుతుందో ఏ మో, ఊహించడానికే భయు ంగా ఉంది. దయు చేసి ఇక వారి వివాహ విషయు ం ప్రస్తావించకండి,'' అన్నాడు.

వెంటనే పిక్కనే ఉ న్న జ్యోతిష్కుడు, ''అమును, ప్రభూ! వివాహ పై ర్వేవే వధు వూ జాతక ప్రభావం ఇంత తీవ్రంగా ఉంటే, వు ధూ లికతో యు వరాజు వివాహం జరిపిస్తే, యు వరాజు వు నకు దక్కడు. శాస్త్రం పొల్లు పోదు,'' అన్నాడు గంభీరంగా.

ధూ త రంజితవర్మ గాఢంగా నిట్టూర్చి, తవు అభిప్రాయు ం కూ డా ఇదేనా అన్నట్టు యు వరాజుకేసీ చూ శాడు.

యు వరాజు కొంతుసుమయుకనంగా ఆలో చించి తల పంకిస్తూ, ''నేను వు ధూ లికను వివాహివూ డాలని నిర్ణయు ంచు కున్నాను,'' అన్నాడు ద ఢంగా.

బేతాళుడు ఈ కథ చెప్పి, ''రాజా, యువ రాజు దినకరవర్మ వూ డు సార్లు సిర్పగండానికి గురైకూడా జ్యోతిషం మీద ఆయనకు గురి కుదరక పావడానికి కారణం ఏవు టి? అను భవజ్ఞుడైన కన్న తండ్రి, విజ్ఞుడైన ఆస్థాన జ్యోతిష్కుడు వారించినప్పటికీ చెవిని పెట్ట కుండా మూ ర్ఖంగా వు ధూ లికను వివాహ

మాడాలని నిర్ణయించడం మోహావేశజనిత ఉన్మాదం కాక మరేమిటి? ఈ సందేహాలకు సమాధానం తెలిసి కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది,'' అన్నాడు.

దానికి విక్రమార్కుడు, ''యువరాజు దినకరవర్మ మధూలిక చిత్రపటం చూసి ఆమె సౌందర్యానికి ముగ్ధుడయ్యాడు. ఆ తరవాత అరణ్యంలో, ఆమెను ప్రత్యక్షంగా చూసి ప్రేమించాడు. ఇక, పాలకుడైన రాజుకు యుద్ధరూపంలో, అసూయాపరులైన శత్రువుల రూపంలో ఎప్పుడూ ప్రమాదం నీడలా పొంచిఉంటుందని ఆయనకు తెలుసు. అందుకే మధూలికను వివాహమాడితే, సర్పగండం తప్పదని జ్యోతిష్కుడు చెప్పినప్పుడు యువరాజు భయపడలేదు. ఇది జ్యోతిషాన్ని కించపరచడం కాదు. వాస్తవాన్ని గుర్తించి ఎరుకగా ప్రవర్తించడమే అవుతుంది. అయితే, భవిష్యత్తులో కానున్న రాజుగా పెద్దల మాటకు ఎదురాడకూడదన్న విజ్ఞత, వినయం కారణంగానే మొదట జ్యోతిష్కుడి మాటను వ్యతిరేకించి వివాహవిషయంలో తొందరపడలేదు. ఇక మధూలికతో వివాహమైన నెలరోజులకు సర్పగండం తప్పదని మొదట చెప్పిన జ్యోతిష్కుడు, కాకతాళీయంగా జరిగిన మూడు ప్రమాదాలను మధూలిక జాతక ప్రభావంగా, వివాహానికి పూర్వమే వచ్చిన గండాలుగా చెబుతూ తన వాదాన్ని నిరూపించడానికి చేసిన ప్రయత్నం-హేతుబద్ధంగా ఆలోచించగల యువరాజుకు అసంబద్ధంగా, డొల్లతనంగా కనిపించడంలో ఆశ్చర్యం లేదు. కొండచిలువ బారి నుంచి కాపాడి తనకు ప్రాణదానం చేసిన యువతి, వివాహానంతరం జాతక రీత్యా తనకు ప్రాణహాని కలిగిస్తుందని అనుమానించడంలో ఔచిత్యం లేదని యువరాజు భావించడము కూడా సమంజసమే అవుతుంది. ఈ కారణాలవల్ల యువరాజు దినకరవర్మ నిర్ణయంలో హేతుబద్ధమైన ఆలోచన, ధైర్యం, పరిపక్వత తప్ప మోహావేశజనిత ఉన్మాదం ఏమాత్రం లేదని స్పష్టమవుతున్నది,'' అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : రాఘవరాజు పట్టాభిరామరాజు రచన]





గుహాలయాలు

ఎల్లోరా, అజంతా అనగానే అక్కడి గుహాలయాల్లోని కుడ్య చిత్రాలు మన మనోనేత్రాల ముందు కదలాడుతాయి. సరే, కఠినమైన శిలలనుంచి ఈ గుహాలయాలను ఎలా నిర్మించారా అని మీరెప్పుడైనా ఆలోచించారా?

మీలో చాలామంది సముద్ర తీరాలకు వెళ్ళి ఉంటారు. అలా వెళ్ళినప్పుడు సముద్ర కెరటాలను తాకేలా పాదాలను ఉంచడం; ఉవ్వెత్తున అలలు వచ్చేప్పుడు తీరం కేసి పరిగెత్తడం; ఇసుకలో ఆటలాడుకోవడం; తడి తడిగా మన్న ఇసుకతో ఇళ్ళు, గోపురాలు కట్టడం మొదలైనవి పిల్లలకు ఉత్సాహం కలిగించే విషయాలు. అలా ఇళ్ళు కట్టేప్పుడు ఇసుకను గోపురంగా చేర్చి, లోపల కాలిని గాని, చేతిని గాని లేదా ఏ వస్తువునోగాని ఉంచి వాటిని మెల్లగా వెనక్కు తీసి, అక్కడి ఇసుకను తొలగించి ద్వారమార్గాలు ఏర్పాటు చేయడం మనకందరికీ తెలిసిన విషయమే. సరిగ్గా అలాగే కొండలను తొలిచి మన శిల్పులు గుహాలయాలను నిర్మించారు. మన దేశంలో శిలలను తొలిచే విధానం దాదాపు2000 సంవత్సరాలకు పూర్వమే ఆరంభమయింది.



మొదట కొండలు నుంచి ఏ భాగాన్ని ఏ ఆకారంలో తొలగించాలో గుర్తుగా గీతలు గీసుకునేవారు. ఆ తరవాత తొలచడం ప్రారంభించేవారు. మొదట పైకప్పు భాగం నుంచి తొలుచుకుంటూ కింది భాగానికి వచ్చేవారు. ముంబైసమీపంలోని కార్లే గుహాలయం 1,900 సంవత్సరాలకు పూర్వమే నిర్మించబడింది. ఇరువైపులా ఒకే సరళరేఖపై వున్న స్తంభాలకు అది ప్రసిద్ధిగాంచింది.

దానిని నిర్మించిన శిల్పుల నైపుణ్యం అనన్య సామాన్యమైనది; ప్రతిభ పరిపూర్ణమైనది. ఎల్లోరా గుహలో కైలాస మందిరాన్ని రూపొందించిన శిల్పి, అలాంటి అద్భుతమైన కళాసృష్టి తన ఆధ్వర్యంలో జరిగిందని తనే విశ్వసించలేకపోయాడట!

రాజస్థాన్ జానపద కథ

గాడిద... గాడిదే!

జీవన్‌సింగ్ అనే వ్యాపారి తన దుకాణానికి కావలసిన సరుకులను కొనడానికి తరచూ దాపులనున్న పట్టణానికి వెళ్ళేవాడు. అలా వెళ్ళేప్పుడు తన గాడిదను వెంటబెట్టుకుని వెళ్ళేవాడు. ఒకనాడలా వెళ్ళి, పట్టణంలో సరుకులు కొనుక్కుని తిరుగు ప్రయాణమయ్యే సరికి బాగా అలిసిపోవడంతో, విశ్రాంతి తీసుకుందామని ఒక చెట్టు నీడలో నడుం వాల్చాడు. కొంతసేపటికి అలాగే మగత నిద్రలోకి జారుకున్నాడు.

ఉన్నట్టుండి చిన్న పిల్లలు ముక్తకంఠంతో పాఠాలు వల్లెవేయడం చెవిని పడడంతో జీవన్‌సింగ్ ఉలిక్కిపడి కళ్ళు తెరిచి, చుట్టుపక్కల కలయచూశాడు. పక్కనే ఉన్న ఇంట్లో ముల్లా పిల్లలకు పాఠాలు బోధిస్తున్నాడని గ్రహించాడు. "నేనెందుకిలా గొంతు చించుకుని అరుస్తున్నానో తెలుసా? మీ రందరూ గాడిదలు. మిమ్మల్ని మనుషులుగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నాను. మీరేమో నా మాటలేవీ పట్టించుకోకూడదని శపథం చేసిన వాళ్ళలా కూర్చున్నారు!" అని ముల్లా కేకలు పెట్టడం ఆయన విన్నాడు.



ఆ తరవాత పిల్లలు వరుసగా ఇంటినుంచి వెళ్ళిపోవడం జీవన్‌సింగ్ గమనించాడు. అప్పుడాయనకు తన బాల్యం ఒకసారి కళ్ళముందు కదలాడింది. తనెప్పుడూ బడికి వెళ్ళిన పాపాన పోలేదు. తండ్రి దుకాణమే అతని బడి. మాట్లాడడం, చదవడం, రాయడం లెక్కలు వేయడం నేర్చుకున్నదంతా అక్కడే. అన్నిటికీ మించి దుకాణానికి వచ్చేవారితో ఎలా మాట్లాడాలి, ఎలా నడుచుకోవాలి అన్న విషయాలను తండ్రి ప్రత్యక్షంగా అక్కడే నేర్పాడు. ముల్లా మాటలు వినగానే, "ఆహా, గాడిదలను మనుషులుగా మార్చడానికి ప్రయత్నించే మహానుభావుడు ఇక్కడ ఉన్నాడు. ఈ విషయం తనకు తెలియక పోయిందే!" అని భావించాడు. బరువులు

మోయడానికి తప్ప మరిదేనికీ పనికిరాని గాడిద తన దగ్గర ఉన్నది. ఆ పని చేయడానికి గాడిదకు ఎలాంటి తెలివితేటలూ అవసరం లేదు కదా మరి.




జీవన్‌సింగ్ లేచి గాడిదను వెంటబెట్టుకుని వెళ్ళి, ముల్లాకు సలాం చేసి, తన గాడిదను మనిషిగా మార్చమని వేడుకున్నాడు. ముల్లా అతనికేసి ఆశ్చర్యంగా చూశాడు. చెట్టుకింద పడుకుని తాను విన్నదంతా వివరించిన జీవనసింగ్ మాటలు విని ముల్లా గట్టిగా నవ్వాడు. ఆ తరవాత అతనికి ఆశాభంగం కలిగించడం దేనికని, "సరే, నీ గాడిదను ఇక్కడే వదిలి, దానిని మూడు నెలల పాటు మేపడానికి అయ్యేఖర్చును కూడా ఇచ్చి వెళ్ళు. ఆ తరవాత వచ్చి చూడు," అన్నాడు.

జీవనసింగ్ చాలా సంతోషించాడు. సరుకులు కొనగా మిగిలిఉన్న డబ్బును ముల్లాకు ఇచ్చాడు. గాడిద మీద వేసిన సరుకులను తీసి భుజానికి తగిలించుకున్నాడు. గాడిదను ముల్లాకు అప్పగించి కృతజ్ఞతలు చెప్పుకుని తిరుగు ప్రయాణమయ్యాడు. మూడు నెలల పాటు ఉచితంగా బరువులు మోయించడానికి చక్కటి గాడిద వెతుక్కుంటూ వచ్చినందుకు ముల్లా సంతోషించాడు. పైగా దాని మేతకు తను దమ్మిడీ ఖర్చుపెట్టనవసరం లేదు.

మూడు నెలలు ఇట్టే గడిచిపోయాయి. తన గాడిద బలమైన యువకుడి రూపంలో కాచుకుని ఉంటుందన్న గంపెడాశతో జీవనసింగ్ ముల్లా దగ్గరికి వచ్చాడు. అతన్ని చూడగానే ముల్లా నవ్వుతూ "రండి, రండి. నేను అనుకున్న దానికన్నా గాడిద చాలా తెలివైనది. ఒక నీతిగ్రంథంలో రెండు గీతాలు వల్లించడం ఆరంభించగానే మెల్ల మెల్లగా అందమైన యువకుడిగా మారిపోయింది. సరిగ్గా ఆ సమయంలోనే పక్క ఊరి అధికారి మరణించాడు. ఆ ఊరి పెద్దలు సమర్థుడైన అధికారి కోసం వెతుకుతూ సలహా కోసం నా దగ్గరికి వచ్చారు. నేను యువకుడిగా మారిన గాడిదను చూపాను. గ్రామ పెద్దలు నాకు కృతజ్ఞతలు చెప్పి, ఆ యువకుణ్ణి వెంటబెట్టుకుని వెళ్ళారు," అన్నాడు.

ఆ మాటవిని జీవన్‌సింగ్ మొదట పరమానందం చెందాడు. వెంటనే తనకు గాడిద లేకపోవడం గుర్తుకురావడంతో కాస్త బాధపడ్డాడు.



నాకు అర్థం కావడం లేదు. నువ్వెలా నాకు యజమాని విగా ఉండేవాడివో తెలియడం లేదు," అన్నాడు నెమ్మదిగా.

జీవన్‌సింగ్ మూడు నెలల క్రితం జరిగిన దానినీ, ఈ ఉదయం ముల్లాను చూసిన విషయమూ పైసగం చ్చినట్టు వివరించాడు. తనను అతని గాడిదగా భావిస్తున్న వ్యాపారి వెర్రిబాగుల మనస్తత్వాన్ని చూసి గ్రామాధికారి మనసులోనే నవ్వుకుని, అతన్ని మరింత ఆటపట్టించాలని, అతని చేతులు పట్టుకుంటూ, "మిత్రమా, ముల్లా నీ గాడిదను ఇక్కడికి అధికారిగా పంపాడని పొరబాటున చెప్పాడు. నిజానికి అది ఇప్పుడు వివిధ మతాల మాలకు నాయకత్వం వహిస్తున్న ఫకీరుగా ఉంటోంది. నువ్వెళ్ళి ఆయనను చూడవచ్చు," అన్నాడు.

అయినా, అంతటి తెలివైన యువకుడు తనతో మాటే వ్యాపారంలో తనకు ఎంతో సహాయకారిగా ఉండగలడని ఆలోచించాడు. ఆ యువకుణ్ణి కలుసుకోవాలని నిర్ణయించాడు. అప్పటికప్పుడే బయలుదేరి ఆ గ్రామానికి వెళ్ళి అధికారి ఇంటిని సమీపించాడు.

అప్పుడు అధికారి గ్రామ పెద్దలతో ఏదో చర్చలు జరుపుతున్నాడు. ముల్లా చెప్పినట్టు అధికారి అందంగానూ లేడు; యువకుడు కూడా కాడు. అయితే, సమస్యలను పరిష్కరించడంలో అతని నేర్పును చూస్తూ చాలా తెలివైనవాడిలాగే కనిపించాడతనికి. సమావేశం ముగిశాక జీవన్‌సింగ్ వెళ్ళి అధికారిని పిలకరించి, "నేను గుర్తులేనా? నీ యజమానిని. జ్ఞాని అయిన ముల్లా దగ్గర నిన్ను మూడు నెలల క్రితం వదిలి వెళ్ళాను," అన్నాడు.

అదష్టవశాత్తు, జీవన్‌సింగ్ మాట తీరుకు అధికారి ఆగ్రహం చెందకుండా, "అయ్యా నేనీ గ్రామాధికారిని. నువ్వేం చెబుతున్నావో

జీవనసింగ్ ఫకీరును వెతుక్కుంటూ బయలుదేరాడు. ఫకీరు నదీ తీరంలో ప్రార్థన చేస్తున్నాడు. ప్రార్థన పూర్తికాగానే జీవనసింగ్ ఆయన్ను సమీపించి, "పక్క పట్టణంలో ఉన్న ముల్లా నీకు జ్ఞాపకం లేడా? ఆయనే నీకు నీతిగ్రంథం నుంచి పద్యాలు బోధించి నిన్ను మనిషిగా మార్చాడు. అంతకు పూర్వం నువ్వొక గాడిదమానేను నీ యజమానిని," అన్నాడు.

"నేను గాడిదనా? ఏంచెబుతున్నావు?" అని నిరసనగా చూసిన ఫకీరు, "ముల్లా ఎవర్నీ నేను ఎరుగను. మదరసా నుంచి నీతిగ్రంథం పద్యాలు నేర్చుకున్నాను. నువ్వేదో


మతిచెడి భ్రమలో ఉన్నావనుకుంటున్నాను. దాన్ని మాయమంత్రాలతో పోగొట్టగలను. అయితే, అంతకు ముందు నువ్వూ నీ గాడిదను గురించి వివరంగా చెప్పాలి,'' అన్నాడు.

జీవనసింగ్ తన గాడిదను గురించిన వివరాలను పొల్లు పోకుండా వివరించాడు. ఫకీరు చెబుతూన్న మాయామంత్రాలు తన మీద పని చేయమనీ, ఆఖరికి ఫకీరే తన పాత గాడిదగా మారిపోగలడనీ, గాడిద తనను యజమానిగా గుర్తించగలదనీ జీవనసింగ్ లోలోపల ఆశతో ఊహించుకోసాగాడు.

అంతా విన్న ఫకీరు ప్రశాంతంగా కూర్చుని కళ్ళు మూసుకున్నాడు. జీవనసింగ్ కూడా ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఊపిరి బిగపెట్టుకుని ఆయనకు ఎదురుగా కూర్చున్నాడు. ఫకీరు కొంతసేపయ్యాక మెల్లగా కళ్ళు తెరిచి, ''నాయనా, మనలో ఎవరైనా ధైర్యసాహసాలు ప్రదర్శిస్తే వారిని సింహం అంటాం. కుతంత్రంతో కూడిన తెలివితేటలు గలవాణ్ణి నక్క అంటాం. అయితే, ధైర్యశాలి సింహం కాదనీ, జిత్తులమారి వాడు నక్క కాదనీ మనకు తెలుసు. అయితే, మన భావాలను అలా ప్రకటిస్తాం. ఎదుటి వారికి అది సులభంగా అర్థమవుతుంది. అదే విధంగా తను బోధించే పాఠాలను పిల్లలు, శ్రద్ధగా వినడం లేదని ముల్లా వారిని గాడిదలని మందలించాడు. ఆ 'పిల్ల గాడిదల్ని' తెలివితేటలు గల మనుషులుగా మారుస్తానని చెప్పాడు. అందులో ముల్లా తప్పేమీ లేదు. నీ గాడిదను మనిషిగా మార్చమని నువ్వు అడగడం నీ అమాయకత్వం. ముల్లా దగ్గరికి వెళ్ళి చూడు. అతని పేరట్లో నీ గాడిద కనిపిస్తుంది,'' అన్నాడు.

''చాలా కృతజ్ఞతలు, స్వామీ,'' అంటూ లేచి నిలబడిన జీవనసింగ్, ''నా జీవితంలో తొలిసారిగా కొన్ని పాఠాలు నేర్చుకున్నాను. నా కళ్ళు తెరిపించారు. ఇప్పుడే ముల్లా దగ్గరికి వెళ్ళి నా గాడిదను వెనక్కి తీసుకుంటాను,'' అని చెప్పి అక్కడి నుంచి బయలుదేరాడు.


ఫకీరు చెప్పినట్టే, ముల్లా ఇంటి వెనక పేరట్లో గాడిద కనిపించింది. ముల్లా జాడ లేదు. గుంజకు కట్టిఉన్న తన గాడిదను విడిపించుకుని, జీవనసింగ్ గ్రామం కేసి తిరుగు ప్రయాణమయ్యాడు.



చందమామ కబుర్లు

ఇద్దరు 'పొడగరులు'

పొట్టిగా మాడే కొందరు తవు ఎత్తు పేంచు కోడానికి నానా తంటాలు పిదు తూ ఉంటారు. అయితే మితిమించిన తన ఎత్తును తలుచుకుని చాలా బాధ పడిపోతున్నాడు ఇరవై తొమ్మిదేళ్ళ గట్టయ్య. ఆంధ్రప్రదేశ కరీంనగర జిల్లా రావు గు ండానికి చెందిన రాజనరసు, నరసమ్మల కొడుకైన గట్టయ్య ఎత్తు 7 అదు గు లా 6 అంగు ళాలు. తల్లి తండ్రు లకు కలిగిన ఆరు గు రు సింతానంలో ఒకడైన గట్టయ్య పదకొండేళ్ళ వరకు అందరిలాగే వూ వ్వూ లు గానే ఉండేవాదు. ఒకసారి అతదు తీవ్రమైన జ్వరానికి లోనయ్యాడు. మందులతో జ్వరమయితే నయమయింది గానీ, ఆ తరవాత



ఎనిమి దేళ్ళ పాటు అతదు వేగంగా పేరగ సాగాదు. దాన్ని చూసిన డాక్టర్లు ఆందోళన చెందారు. అలాగే వదిలి పేడితే అతదు అనూ హ్యాంగా పేరగగలడనీ, అ ది అ తడి మె దదు ను దె బ్బ తీయ గలదనీ భావించారు. 1996వ సిం.లో శస్త్రచికిత్స చేసీ పేరు గు దలను ఆపారు. అతదు వాలీబాల, బాస్కేట బాల ఆ డడానికి పినికి వస్తాడని కొన్ని పాఠశాలలు అతన్ని చేర్చు కోవడానికి వు ందు కు వచ్చాయి. అయి తే, తరగతిలో పిల్లల అల్లరి వు ధ్య అతదు ప్రిశాంతంగా కూర్చోలేక పొయ్యా దు. ఆ తరవాత ఉద్యోగాల కోసిం ప్రియ త్నించాదు గాని, ప్రయోజనం లేక పొయి ంది. స్తింభా లకు లైట్లు తగిలించడానికీ, ఎత్తయి స భవ నాలకు వెల్లవేయడానికీ మామూలుగా అతన్ని వినియో గించు కుంటు న్నారు.

జర్మనీకి చెందిన ముప్పై ఎనిమిదేళ్ళ హేరాల్డ ఎంగ్లింగ్ కథ దీనికి పూర్తిగా భిన్నమైనది. 7 అడుగులా ఒక అంగుళం ఎత్తున్న అతనికి అలాంటి సమస్యలేవీ ఎదురుకాలేదు. కేరళరాష్ట్రం కాలికట్‌కు చెందిన షెరీన్ అనే యువతిని హాయి గా పేళ్ళి చేసి కున్నాదు. వారికి వు గ్గు రు పిల్లలు. హేరాల్డను మొ ట్టమొ దట కలుసుకున్నప్పుడు షెరీన్ ముంబైలోని ఒక టెక్స్‌టైల్ కంపేనీలో ఫ్యాషిన డిజైనర్‌గా పినిచేస్తున్నది. హేరాల్డ కూడా అప్పుదు వస్త్రవ్యాపారంలోనే ఉండేవాదు.

వాళ్ళ పేళ్ళిని రెండు వైపుల వాళ్ళూ తీవ్రంగా వ్యతిరేకించారు. అయి నా ఇద్దరూ 1993 సం. చెన్నయిలో పెళ్ళి చేసుకున్నారు. హెరాల్డ ప్రిస్తుతం ఒక ఎలక్ట్రానిక్ కంపేనీ నదు పుతు న్నాదు.

THE ADVENTURES OF G-man

ఆండ్రోమేనియా

కథ : పాతాళలోకం భాగం 2

సమర్పిస్తున్నది



ఒక సమాంతర విశ్వంలో* జి-మ్యాన్, ఆ ప్రపంచానికి చెందిన జి-మ్యాన్‌ని వెతుకుతూ వుంటాడు. అతని లక్ష్యమల్లా, ఆ జి-మ్యాన్‌ని వెతికి తీసుకొచ్చి, టెర్రోలీన్‌ని ఎదుర్కోవడం

నాకు తెలుసు

నా దివ్యదృష్టి శక్తులు

అతను ఇంకా ఎక్కడైనా బతికే కనక ఉంటే.. అతను తప్పకుండా ప్రతిస్పందిస్తాడు..

జి-మ్యాన్ తన శక్తినంతా కేంద్రీకరించి తన సమ ఉజీవిన ఆ వ్యక్తిని వెతుకుతూ వుంటాడు

ఎన్నో గంటల తర్వాత

తెల్లవారు జామున

నాకు సాయం చెయ్యి!!!

అతని కృషి ఫలిస్తుంది

HELP ME !!!

దానితోపాటు విపరీతమైన నొప్పికూడా కలుగుతుంది.

*మనలాంటివే అయిన వేరే ప్రపంచాలు.

కొన్ని గంటల విశ్రాంతి తర్వాత, జి-మ్యాన్ వాళ్ళకి వీడ్కోలు చెప్పి, ద్వని వినిపిస్తున్న దిశలో ప్రయాణం చేస్తాడు.



అతని దివ్యదృష్టి శక్తి అతన్ని శిథిలావస్థలో ఉన్న ఒక నగరానికి తీసుకొస్తుంది.





నగరపు ద్వారాల వద్ద ఉన్న రక్షక భటులని తప్పించుకుని లోపలికి పోవడం ఓ చిన్న సమస్య..

పెద్ద సమస్య ఏమిటంటే, టెర్రోలీన్ ముఖ్యస్థావరం వద్ద ఉన్న రక్షక భటుల్ని తప్పించుకుని పోవడం.

కాకపోతే, జీ-మ్యాన్‌కి ఒక ప్రయోజనం ఉంది...



ఆశ్చర్య చకితులని చేయడం.



తన జి-శక్తిని ఉపయోగించి అతను వాళ్లనందర్నీ పడగొడతాడు.

బాబులూ, మీరు నన్ను చూస్తున్నందుకు ఆశ్చర్యపడుతున్నట్లున్నారు.

జి-మ్యాన్?!!





జి-మ్యాన్ తన దివ్యదృష్టి జ్ఞానాన్నే అనుసరిస్తూ పోతాడు...



అది, అతన్ని, ఆ టవర్ అంతర్భాగంలోనికి
చొచ్చుకుపోయి, ఒక గది లోనికి తీసుకుపోతుంది.

నేననుకున్నట్లే
అయ్యింది. జి-మ్యాన్
ఈ గదిలో బందీ అయ్యాడు.
అక్కడ సూర్యకిరణం
ఒక్కటి కూడా చొరలేదు..


HELPP MEEE!!!

ఆఁ.. వచ్చావా..
ఇదుగో నేనూ వచ్చాను

KABOOM



మీరు లేవనక్కర్లేదు.
నా అంతట నేనే
బయటికి
వెళ్ళిపోగలను.



.. ఇది నా కథ. మనం ఓ ఒప్పందానికి
వద్దామా? నువ్వు లేచి తిరగగల శక్తిని
పుంజుకున్న తర్వాత, నువ్వు నా ప్రపంచంలో నాకు
తోడ్పడాలి. దానికి బదులుగా, నేను నీతో ఇక్కడికి
తిరిగి వచ్చి, నీ సమస్యలను ఎదుర్కోవడంలో
తోడ్పడతాను.





జి-మాన్ క్విజ్

1) మైండ్ రెయిడర్ ఎవరు?

ఎ) న్యూరాల్

బి) న్యూరాన్

సి) నెర్వ్

2) జల రాక్షసుడు ఎవరు?

ఏ) గ్లూగా

బి) ఆవిరి మనిషి (స్టీం మ్యాన్)

సి) గ్లుగ్గా

3) చీకటికి అధిపతి ఎవరు?

ఏ) టెర్రోలీన్

బి) టెరాక్స్

సి) టెర్మినేటర్

4) టెర్రోలీన్ పిల్లల్ని అపహరించి, వాళ్లని ఇక్కడికి తీసుకు పోతాడు

ఏ) మాయా ద్వీపం (మిస్టరీ ఐలండ్)

బి) లోభుల ద్వీపం (మైజర్లీ ఐలండ్)

సి) బాధల ద్వీపం(మిజరీ ఐలండ్)

5) టెర్రోలీన్ వద్ద హంతకులైన రాక్షసులున్నారు

ఏ) బన్నీలు

బి) ఆండ్రాయిడ్లు

సి) టొమాటోలు

1 ఏ, 2 బి, 3 ఏ, 4 బి, 5 సి




సూపర్‌హీరోలకి శక్తినిచ్చేది.



PARLE

CROSSWORD



Across

1. Suryaraj teaches in this school ______________
2. Terrolene has an army of evil ______________
3. Power supply for G-man ______________

Down

1. The desert where the gateway to other dimensions is _________
2. G-man goes in search of the other ______________
3. G-man goes through the portal to enter into a parallel ________
4. Major Suryaraj was in the Indian ______________

POWER SUPPLY FOR





Visit: www.parleproducts.com

నాకు రంగు వెయ్యండి కళకళగా, సరదాగా.







విదురయ్య కోడళ్ళు

ఊటిబలంక అనే గ్రామంలో విదురయ్య, ధర్మయ్య అనే ఇద్దరు స్నేహితులుండేవారు. ఇద్దరూ మధ్యతరగతి వ్యవసాయదారులు. విదురయ్యకు గోపన్న, సోమన్న అని ఇద్దరు కొడుకులు. ధర్మయ్యకు పిల్లలు లేరు.

ధర్మయ్య ఒక రోజున విదురయ్యతో, "విదురయ్యా! నువ్వు గమనించావో లేదో, మనిద్దరం యాభయ్యవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నాము. నీ కొడుకులిద్దరూ ప్రయోజకులయ్యారు. పెళ్ళిళ్ళు చేసేశావంటే, మనవలూ, మనవరాళ్ళూ పుట్టుకొస్తారు. నీ వార్థక్య జీవితంలో సుఖంగా ఉంటావు. నేనూ, నా భార్యా పిల్లాజెల్లాలేని ఒంటరి వాళ్ళం. ఏ పిల్లవాడినైనా పెంపుడు తెచ్చుకుందామని ప్రయత్నిస్తే, వాళ్ళ తల్లిదండ్రులు ముందు నా ఆస్తిపాస్తుల గురించిన ఆరాలు అడుగుతున్నారు," అన్నాడు బాధగా.

విదురయ్య, ధర్మయ్య భుజం మీద చెయ్యి వేసి, "మనిషికి తప్ప ఏ ఇతర ప్రాణిలోనూ ముసలితనంలో ఆదుకునేందుకు వారసులంటూ ఉండరు. ఇప్పటి వరకూ నేనూ, నా భార్యా సుఖంగానే ఉన్నాం. కోడళ్ళు వచ్చాక ఏమవుతుందో చెప్పలేం. ఒక సంగతి గుర్తుపెట్టుకో, ఏది ఎలా జరిగినా మనం అన్నదమ్ముల్లా కలిసి ఉందాం," అన్నాడు.

"ఏదో మాటవరసకన్నావు. నీ కొడుకులు బంగారంలాంటి వాళ్ళు. వాళ్ళకు అంత బుద్ధిమంతులైన భార్యలు వస్తారని, నా నమ్మకం," అన్నాడు ధర్మయ్య.

గోపన్న, సోమన్న చెవులలో తండ్రీ, ఆయన స్నేహితుడు ధర్మయ్యా మాట్లాడుకున్న మాటలు పడ్డాయి. వాళ్ళిద్దరూ కూడబలుక్కుని, వాళ్ళున్న చోటుకు వచ్చారు. గోపన్న, ధర్మయ్యతో, "బాబాయ్! నేనూ, తమ్ముడూ, మిమ్మల్ని ఎప్పుడూ మా నాన్నకు తమ్ముడుగా భావించి, చిన్నాన్నగా అభిమానం పెంచుకున్నాం. మమ్మల్ని మీ కొడుకులుగా భావించండి," అన్నాడు.

డా. జొన్నలగడ్డ మార్కండేయులు



ధర్మయ్య ఆనందబాష్పాలు రాలుస్తూ, ''మీ ఇద్దరి గుణం నాకు తెలుసు. మా నాన్నకు వుంచికోడళ్ళు దొరికితే, నేనూ, మా పిల్లా మీ నీడలో హాయిగా బ్రతికేస్తాం!'' అన్నాడు.

సావున్న తప్తీగా తలాడించి, ''కోడళ్ళ వుంచితనం గురించి బాగా గుర్తు చేశావు బాబాయ్! నేనూ, తవ్ముడూ వూ భార్యలు అక్కచెల్లెళ్ళయితే కలుపుగోలుగా వుంటా రనుకుంటున్నాం,'' అన్నాడు.

కొడుకు వూటలను విదురయ్య చిన్నగా నవ్వి, ''ఒరే, వునం వుంచి వూట్లాడుకుంటున్నప్పుడు, పైన తథాస్తు పలికే దేవతలుంటా రని పెద్దలు చెప్పే మాట నిజం. మీకు చెప్ప లేదు – ఆ వుధ్య నారదకుండం గ్రావుం నుంచి అలాంటిదే ఒక సంబంధం వచ్చింది. ఆ గ్రావు వునసబు విశ్వేశ్వరయ్యకు ఇద్దరూ కూతుళ్ళే. ఆయునతో వునకు కొంచెం దూరమైనా బంధుత్వం కూడా వుంది. ఆ అవ్మూయిల్ని వుంచి రోజు చూసి చూడ్డానికి వెళ్ళండి. నచ్చితే, నాకభ్యంతరం లేదు. అంతా మీకే వదిలేస్తున్నాను,'' అన్నాడు.

''వాళ్ళను చూడడానికి వునం అందరం కలిసి వెళదాం,'' అన్నారు సావున్న, గోపన్నలు.

ఒక వుంచి రోజున, తను కుటుంబంతో, పిల్లలను చూసేందుకు వస్తున్నట్టు విదురయ్య, నారదకుండం గ్రావు వునసబు విశ్వేశ్వరయ్యకు కబురు పంపాడు. తవుతో పాటు రావలసిందిగా ధర్మయ్య కుటుంబాన్ని కూడా ఒప్పించాడు.

అనుకున్న రోజున అందరూ ఒక బాడుగ బండిలో బయుల్దేరారు. బండి తీరా విశ్వేశ్వరయ్య ఇంటి దాపులకు వచ్చేసవుయుంలో, విదురయ్యకు గుండెనొప్పి వచ్చింది. విశ్వేశ్వరయ్య వెంటనే అతణ్ణి ఇంటిలోపలికి తీసుకుపోయి వుంచం మీద పడుకోబెట్టి వైద్యుడి కోసం వునిషిని పంపాడు.

వైద్యుడు హుటాహుటిన వచ్చి విదురయ్యను పరీక్షించి, ''ఇదేమంత తీవ్రమైన గుండెపోటులా కనిపించడం లేదు. ఏమైనా చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టవున్నారు. నేనిచ్చే వుందులు వాడుతూ, కదలకుండా వారం రోజులు వుంచంమీద మూడాలి,'' అని చెప్పాడు.

అప్పుడు ధర్మయ్య, విశ్వేశ్వరయ్యతో, ''ఇలా జరుగుతుందనుకోలేదు. మీరు

గ్రామంలో ఏదైనా కాస్త మంచి ఇల్లు చూసి బాడుగకు ఇప్పించండి. అవసరం అయితే పది రోజులు కాదు, ఇరవై రోజులైనా అక్కడ వుండి విదురయ్య వైద్యం చేయించుకుంటాడు," అన్నాడు.

విశ్వేశ్వరయ్య ఏదో చెప్పబోయేంతలో, ఆయన కూతుళ్ళిద్దరూ సైగ చేసి ఆయన్ను పక్కగదిలోకి పిలిచారు. ఇద్దరిలో పెద్దదైన రాగిణి, తండ్రితో, "నాన్నా! వాళ్ళు మన ఇంటికి పెళ్ళిచూపులకు వచ్చిన వాళ్ళు. విదురయ్యగారికి వైద్య సహాయం అవసరం అయినప్పుడు, మన ఇంటిలోనే ఉంచుకోవడం ధర్మం," అన్నది.

చిన్న కూతురు మోహిని, అక్కమాటలకు తలవూపి, తండ్రితో, "అక్క చెప్పినట్టు చెయ్యి, నాన్నా! పెళ్ళిచూపులకు ముందే, మామగారు అనారోగ్యం పాలయ్యారనే అపవాదు మాకు రాకూడదు. సంబంధం కలిసినా కలవకపోయినా, వాళ్ళు సంతోషంగా మన ఇంటి నుంచి వీడ్కోలు తీసుకోవాలి. విదురయ్యగారు మన ఇంట్లోనే ఉండి వైద్యం చేయించుకోవడం అన్ని విధాలా మంచిది," అన్నది.

కూతుళ్ళు చెప్పినదంతా విన్న విశ్వేశ్వరయ్య, పక్కనే నిలబడి మౌనంగా చూస్తున్న భార్యకేసి తలతిప్పాడు. ఆమె, కూతుళ్ళకేసి మెచ్చుకోలుగా చూసి, "అమ్మాయిలు చెప్పినట్టే చేయండి. వచ్చిన బంధువులందర్నీ వేరే ఇంట్లో ఉంచడం మర్యాద అనిపించుకోదు. తర్వాత మీ ఇష్టం," అన్నది.

ఈ సంభాషణ అంతా పక్కగదిలోని మంచం మీద కళ్ళు మూసుకుని పడుకుని



ఉన్న విదురయ్యకు కాస్త స్పష్టాస్పష్టంగా వినబడుతూనే ఉన్నది. ప్రయాణ బడలిక వల్ల కలిగిన కొద్దిపాటి అనారోగ్యం తనను, విశ్వేశ్వరయ్య కుటుంబీకుల స్వభావాలను తెలుసుకునేందుకు చక్కగా ఉపయోగించిందని, ఆయన చాలా సంతోషించాడు.

విశ్వేశ్వరయ్య, తన భార్య, కూతుళ్ళు చెప్పినదాన్ని గురించి బాగా ఆలోచించి–చివరకు విదురయ్య, ధర్మయ్య కుటుంబాలకు, గ్రామంలో మంచి సదుపాయాలు గల ఒక ఇంటిలో వసతి ఏర్పాటు చేశాడు.

ఆ ఇంట ధర్మయ్య కుటుంబానికీ, విదురయ్య కుటుంబానికీ పది రోజులు హాయిగా గడిచి పోయినై. ఇంత త్వరలో కోలుకున్నందుకు విదురయ్యను, వైద్యుడు తెగమెచ్చుకున్నాడు. ఇక అక్కడి నుంచి బయల్దేరదామనుకుంటుండగా ధర్మయ్య, విదురయ్యతో, "మనం విశ్వేశ్వరయ్యకు కృతజ్ఞతలు చెప్పుకుని వెళ్ళిపోదాం. నువ్వు విన్న దాన్ని బట్టి–భార్య, కూతుళ్ళు చెప్పినా విశ్వేశ్వరయ్య నిన్ను వేరే ఇంటికి మార్చాడు," అన్నాడు చిరుకోపంగా.


ఆ మాటలకు విదురయ్య నవ్వి, "ధర్మయ్యా, విశ్వేశ్వరయ్య భార్యా, కూతుళ్ళూ జాలిగుణంతో పాటు మంచీ మర్యాదా ఎరిగిన వాళ్ళు. ఇక విశ్వేశ్వరయ్య అంటామా ఆయన వాటితో పాటు మంచి వ్యవహార జ్ఞానం కలవాడు. నన్నాయన వాళ్ళ ఇంట్లో ఉంచుకుంటే, ఆడపిల్లలనంటగట్టడానికి పన్నాగం పన్నాడంటారు! అందుకే ఆయన నన్ను వేరే ఇంట్లో వుంచి అవసరమైన వైద్యం చేయించాడు. ఆయన అంగీకరిస్తే రాగిణి, మోహినిలు, నా కోడళ్ళవుతారు. గోపన్న, సోమన్నలకు వాళ్ళిద్దరూ అన్ని విధాలా నచ్చారు," అన్నాడు.

ఆ మర్నాడు లాంఛనంగా పెళ్ళిచూపులు జరిగినై. తల్లిదండ్రులతో పాటు, విశ్వేశ్వరయ్య కూతుళ్ళూ, విదురయ్య కొడుకులూ ఇష్టపడడంతో నిశ్చితార్థం, ఆ తర్వాత నెల రోజులు గడవకుండానే వాళ్ళ వివాహాలూ జరిగిపోయినై. కాలక్రమంలో విదురయ్య, ధర్మయ్య ఆశించినట్టు, కోడళ్ళిద్దరూ వాళ్ళ పట్ల ఎంతో గౌరవాదరాలతో ప్రవర్తించి, వాళ్ళకు ఎంతో సంతోషం కలిగించారు.



విదేశ పూర్వగాథలు (గ్రీకు కథ)

దుస్సాహసం తెచ్చిన దుర్మరణం!



పరుగెత్తడంలోనూ, వేటాడడంలోనూ సాటి లేని యువకుడు యాక్టియాన. అరణ్యం మధ్య అతడు పరుగులు తీస్తుంటే ఒక చోట అదృశ్యమై మరోచోట ప్రత్యక్షమయ్యే మాంత్రికుడా అన్నట్టు చూపరులకు సంభ్రమాశ్చర్యాలు కలిగేవి. ఇకవేటాడడంలో అతనికిసాటి రాగలవారు ఆ రాజ్యంలోనే లేరు. తను వేటాడమే కాదు; తన వెంట వేటకు తీసుకువెళ్ళే వేటకుక్కలకు కూడా చక్కని శిక్షణ ఇచ్చేవాడు. అతడు ఉసిగొలిపితే చాలు, జింకలు, కుందేళ్ళ వంటి జంతువులు తప్పించుకోడానికి ఎంతవేగంగా పరిగెత్తినా వెంటాడి వెళ్ళి వాటిని చంపి యజమాని ముందు తెచ్చి పడేసివి అతని వేటకుక్కలు.

అరణ్యాల అధిదేవత డయానా. ఆమె ఒకనాడు అరణ్యంలో విహరిస్తూ, వాయు వేగంతో పరుగెత్తుతూన్న యాక్టియాన్‌ను చూసి ముచ్చటపడింది. ఆమెకూ అరణ్యాల వెంట పరిగెత్తాలన్న కుతూహలం కలిగింది. అయితే, ఆమెకు తోడుగా పరిగెత్తడానికి తగిన చెలికత్తెలెవరూ లేరు.

అందువల్ల ఆమె యాక్టియాన్‌ను తనతో పరిగెత్తడానికి ఆహ్వానించింది. యువకుడు పొంగిపోయాడు. సాక్షాత్తు వన దేవతతో స్నేహం కలవడమంటే మాటలా? మహాభాగ్యంగా భావించాడు. రోజూ ఇద్దరూ కలిసి కొంతసేపు పరుగులు తీసేవారు. ఇద్దరికీ చాలా సంతోషం కలిగేది. వాళ్ళిద్దరి వెనకగా యాక్టియాన్ వేటకుక్కలు కూడా పరుగులు తీసేవి.

ఆరంభదశలో యాక్టియాన వనదేవతతో చాలా జాగ్రత్తగా వ్యవహరించేవాడు. మర్యాద కనబరచేవాడు. అయితే, రోజులు గడిచే కొద్దీ అతనిలో ఒక విధమైన గర్వం, డయానా చూపిన

చనువు కారణంగా అవి పిట్ల కొద్ది కొద్దిగా అల సిత్వం ప్రిబల సాగాయి.

ఒక్కొక్కసారి యూక్టియాన్ ఆమెతో, "నేను అనుకుంటే నీకన్నా వేగంగా పరిగెత్తగలను. కాని నిన్ను వెనకగా వదిలి ముందుకు వెళ్ళడం బామాడదు కదా!" అనే వాడు. ఆ మాట విని డయానా చిన్నగా నవ్వుకునేదే తప్ప సమాధానం చెప్పేది కాదు. ఆమె కావాలనుకుంటే మెరుపు వేగంతో పరిగెత్తగలదు. ఆ సంగతి ఆమెకూ తెలుసు. అయినా ఒక అల్ప మానవుడి మీద తన అతీతశక్తుల్ని ప్రదర్శించడం ఆమెకు ఆమోదయోగ్యం కాదు. అయితే, అతడు తనను గానీ, తన ఆభరణాలను గానీ స్పృశించ కూడదని హెచ్చరించేది. యూక్టియాన తలపిం కించి ఊరుకునేవాడు. రోజులు గడుస్తాగాయి.

ఒకానొక వేసవి మధ్యాహ్న సమయంలో, డయానా అరణ్య మధ్యంలోని ఒక సుందర తటాకంలో స్నానం చేయడానికి వెళ్ళింది. తటాకం చుట్టూ పరుచుకున్న ప్రశాంత ప్రకృతి సౌందర్యం. వివిధ వర్ణాలతో పరిమళాలు వెద జల్లుతూ న్న వేసవేలపుష్పాలు. చల్లటి తటాక జలాలు. వీటన్నిటినీ చూస్తూ స్నానం చేస్తూన్న వనదేవత ఆనందంతో మెల్లగా గీతాలాపిన అందుకున్నది.

వేళకాని వేళలో తన వేటకుక్కలతో అరణ్యం లోకి వచ్చిన యూక్టియాన వనదేవత పాట విని, వెళ్ళకూడని తటాకం సమీపించి చేయకూడని పనిచేయడానికి పైనుకున్నాడు. తటాకం ఒడ్డున పెద్ద బండ మీద ఉన్న దేవత ఆభరణా లను ముట్టుకున్నాడు. జలకాలాడుతూ న్న వనదేవత కేసీ పిళ్ళికిలిస్తూ చూశాడు.

యూక్టియాన నను చూసి ఆశ్చర్యం చెందిన డయానా, అతని అకత్యాలకు అమితా గ్రహం చెందింది. తన శక్తితో అతన్నొక జింకగా మార్చివేసింది. అంతే! మరు క్షణమే వేట కుక్కలు వాడి మీదికి ఉరి కాయి. జింక రూపంలోని యూక్టియాన ప్రాణభయంతో పరుగు లంకించుకు న్నాడు. అయినా వేట కుక్కలు జింక వెంటబడి తరుముకున్నాయి. క్షణాలలో వేటకుక్కలు జింకను పట్టుకుని చీల్చి చెండాడాయి.

ఒక మానవుడికీ, దేవతకూ మధ్య సంతోషంగా ఆరంభమయిన పరిచయం ఆ మనిషి దుస్సాహసం, దుందుడుకు స్వభావం కారణంగా విషాదంగా ముగి సింది! -(ఎం.డి)






పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి



ఈ కింది కథను చదవండి:

పరమ శివం పిల్లలకు ఇంటివద్ద ఏదైనా ఒక పక్షిని పెంచాలని ఆశకలిగింది. తండ్రికి చెప్పారు. ఆయన సంతకు వెళ్ళి అందమైన పక్షికోసం వెతికాడు. ఆఖరికి ఆయనకు ఒక వ్యాపారి వద్ద పంజరంలో రామ చిలుక కనిపించింది. ధర అడిగాడు. వంద రూపాయలన్నాడు వ్యాపారి.

“వంద రూపాయలా! చాలా ఎక్కువ,” అన్నాడు పరమ శివం.

“దాని ధర అంతే. మీకేదైనా అనుమానం వుంటే ఆ చిలుకనే అడగండి,” అన్నాడు వ్యాపారి.

పరమ శివం పంజరం దగ్గరికి వెళ్ళి, “నీ ధర వంద రూపాయలా?” అని అడిగాడు.

“అవును, సందేహం దేనికి?” అన్నది చిలుక.

పరమశివం వంద రూపాయలు చెల్లించి, చిలుకను కొనుక్కుని ఇంటికి తీసుకువచ్చాడు. దానిని చూసి పిల్లలు చాలా సంతోషించారు. అయితే పరమ శివం మాత్రం తను మోసపోయినట్టు బాధపడసాగాడు.

- పరమ శివంలో ఆ భావం కలగడానికి గల కారణం ఏమిటి?
- అతడు చిలుకను వ్యాపారికి తిప్పి ఇచ్చేశాడా?
- పిల్లలకు వేరే పక్షి ఏదైనా లభించిందా?

100–150 మాటలతో కథను ముగించి, చక్కని పేరు పెట్టి మాకు పంపండి. కవరు మీద ‘కథల పోటీ’కి అని రాయండి. కింది కూపను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: జూలై 31, 2005

పేరు ______________________ వయసు ______ పుట్టిన తేదీ __________

పాఠశాల ____________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____

____

____________________________________ పిన్‌కోడ్ ______________

తల్లి/తండ్రి సంతకం   విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097



మంత్రపటిమ


బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పాలించే కాలంలో, ఒకప్పుడు బోధిసత్త్వుడు, ఒక గ్రామంలో చర్మకారుడుగా జన్మించాడు. ఆయన తన వృత్తిధర్మం నిర్వహించుకుంటూనే, ఒక సిద్ధుణ్ణి ఆశ్రయించి, ఒక అపూర్వమైన మంత్రం నేర్చుకున్నాడు.

ఆ మంత్రశక్తితో చర్మకారుడైన బోధిసత్త్వుడు అకాలంలో మామిడిపళ్ళు చెట్లకు కాయించేవాడు. ఆయన రోజూ ఉదయాన్నే ఒక కొంకికర్ర భుజాన వేసుకుని, అడవిలో ఉన్న ఒక మామిడిచెట్టు వద్దకు వెళ్ళేవాడు. అక్కడ చెట్టుకు ఏడడుగుల దూరాన నిలబడి మంత్రం పఠించేవాడు. తరవాత కొమ్మల మీద మంత్రజలం చల్లేవాడు. ఆ వెంటనే, మామిడి కొమ్మలు కొత్త ఆకులు తొడిగి పూతపూసి, కాయలు కాసేవి.

ఒకరోజున ఆయన మామిడి చెట్టుకు ఇలా కాయలు కాయిస్తూండగా, దర్భలకై అడివికి వచ్చిన సునందుడు అనే ఒక బ్రాహ్మణ కుర్రవాడు చూశాడు. అతనికి చదువుసంధ్యలేవీ అబ్బలేదు. కాని, ఏ దేవి కృపవల్లో క్షణాల మీద పండితుడైపోవాలనీ; వెండీ, బంగారాలతో తులతూగాలనీ కలలు కంటూండేవాడు.

బోధిసత్త్వుడు అడవి నుంచి ఇంటికి రాగానే, సునందుడు ఆయన కొంకికర్రా, మామిడిపళ్ళ మూటా అంది పుచ్చుకుని, తరవాత, ఆయనతో తాను ఫలానా అని చెప్పుకుని, ఆనాటి నుంచీ ఇంటి పనులన్నీ శ్రద్ధాభక్తులతో చేయసాగాడు.

ఇలా కొంతకాలం జరిగింది. ఒకనాడు బోధిసత్త్వుడు భార్యతో, ''ఈ కుర్రవాడు మనల్ని ఎందుకు ఆశ్రయించాడో తెలుసా? వాడికి అకాలంలో మామిడిపళ్ళు సృష్టించే మంత్రం నేర్చుకోవాలని ఆశగా ఉన్నది. వాడు చాలా దురాశాపరుడు. నేను దయతలచి మంత్రం నేర్పినా, వాడికి అది ఎంతోకాలం మేలు కలిగించదు,'' అన్నాడు.



సునందుడు ఇంట్లో అంటి పెట్టుకొని మాటూ, తలలో నాలుకలా వుసులు కోవడం చేత, బోధిసత్వుడి భార్యకు అతడంటే జాలి కలిగింది. ఆమె భర్తతో, "ఈ పిల్లవాడు మన ఇంట అడ్డమైనపనులూ చేస్తూ, కన్నకొడుకు కంటె ఎక్కువ అణుకువగా వుంటున్నాడు. మంత్రం వాడికి ఉపయోగించకుండా ఎంత్ర కు పోతుంది? ఒకవేళ అలా జరిగితే దోషం వాడిదే అవుతుంది! మీరు మాత్రం వాడికి మంత్రం ఉపదేశించక తప్పదు," అన్నది.

బోధిసత్వుడు కొంచెం ఆలోచించి, భార్య మాటల్లోని ఇంగితాన్ని గ్రహించి, సునందుడికి మంత్రం ఉపదేశిస్తానన్నాడు.

ఆ మర్నాడు ఆయన సునందుణ్ణి పిలిచి, "నాయనా, ఇది చాలా న్యాయమార్గాన ఉపయోగించుకున్నావంటే ధనమూ, కీర్తి రెండూ లభిస్తాయి. కాని, ఒక సంగతి గుర్తుంచుకో! దీనిని ఎవరి దగ్గర నేర్చుకున్నావు? అన్న ప్రశ్న ఎవరైనా అడిగినప్పుడు మాత్రం, రహస్యం వెల్లడించకూడదు. రహస్యం వెల్లడించావో, ఆ క్షణం నుంచీ మంత్రపటిమ అంతరించి పోతుంది," అని చెప్పి, మంత్రం ఉపదేశించాడు.

సునందుడు మంత్రం నేర్చుకుని ఇల్లు చేరి, అకాలమామిడిపళ్ళు సృష్టిస్తూ, వాటిని విక్రయించి ధనం సంపాయించసాగాడు.

సునందుడు సృష్టించే ఈ అకాలమామిడి పళ్ళలో ఒకటి, కాశీరాజుకు చేరింది. ఆయన ఆశ్చర్యపడి, వాటిని సృష్టిస్తున్న వాళ్ళు ఎవరా అని విచారించి, సునందుడని తెలియగానే, అతణ్ణి పిలిపించాడు.

"బుత్రమకాని బుత్రమతో, ఈ మామిడి పళ్ళు నువ్వెక్కడి నుంచి తెస్తున్నావు? ఇవి దైవసృష్టా? మానవసృష్టా? అసలు విషయం ఏమిటో దాచకుండా నిజం చెప్పు," అని రాజు సునందుణ్ణి అడిగాడు.

సునందుడు, రాజుతో మహానందంగా, "మహారాజా! నేను విక్రయించే ఈ మామిడి పళ్ళు, నేను సృష్టిస్తున్నవి. నాకొక మహా మంత్రం తెలుసు! దాని మహిమ వల్లనే, నేను అకాలంలో మామిడిచెట్లకు కాయలు కాయిస్తుంటాను," అన్నాడు.

ఈ జవాబుకు రాజు మరింతగా ఆశ్చర్య పోతూ, "అలాగా! ఆ మంత్ర పటిమ ఎలాంటిదో స్వయంగా చూడాలని కోర్కెగా వున్నది. నా ఉద్యానవనంలోని చెట్లకు, నీ మంత్ర మహిమతో కాయలు కాయించగలవా?" అన్నాడు.

సునందుడు సంతోషంగా ఇందుకు ఒప్పుకున్నాడు. మర్నాడు రాజూ, పరివారం వెంట రాగా ఉద్యానవనంలోకి వెళ్లాడు. అక్కడ ఒక చెట్టుకు ఏడడుగుల దూరంలో నిలబడి మంత్రం పఠించి, కమండలంలో నుంచి దాని కొమ్మల మీద మంత్రజలం చల్లాడు. వెంటనే చెట్టు నుంచి వందల సంఖ్యలో మామిడి పళ్ళు కింద రాలినై.

ఈ అద్భుతం చూసి రాజూ, ఆయన పరివారం అమిత ఆశ్చర్యం పొందారు. వాళ్ళు పళ్ళను ఏరి తెచ్చుకుని తిని చూశారు. అద్భుతమైన రుచి. రాజు, సునందుణ్ణి ఘనంగా సన్మానించి, "ఇంత గొప్ప శక్తిగల మంత్రాన్ని, నీకు ఉపదేశించిన మహాజ్ఞాని ఎవరు?" అని ప్రశ్నించాడు.

సునందుడికి ఏమి చెప్పడానికీ పాలు పోలేదు. నిజం వెల్లడిస్తే, మంత్రపటిమ పోతుందని చెప్పిన గురువు మాటలు అతడికి జ్ఞాపకం వచ్చాయి. ఐనా, కంఠతా వచ్చిన మంత్రానికి పటిమ పోవడం ఏమిటి? ఇవన్నీ గురువుగారి భేషజపుమాటలు కులు అనుకుని, రాజుకు తాను మంత్రం ఎక్కడ నేర్చుకున్నదీ చెప్పేశాడు. రాజు హేళన చేస్తూ నవ్వి, "ఇంత పటిమ గల గొప్ప మంత్రాన్ని నువ్వు నేర్చుకున్నది చర్మకార వృత్తిలో బతికేవాడి దగ్గరా? బ్రాహ్మడివై వుండీ, ఇహలోక సౌఖ్యాలు కోరి, స్వధర్మాన్ని మంటగలిపావు. ఇది చాలా నీచమైన పని," అన్నాడు.

రాజు ఇలా అనేసరికి సునందుడు మాట్లాడకుండా తల వంచుకుని ఇంటికి వెళ్ళాడు.

కొంతకాలం గడిచింది.

ఒకనాడు కాశీరాజుకు మామిడిపళ్ళు తినాలన్న కోర్కె కలిగింది. ఆయన సునందుణ్ణి పిలిపించి, సంగతి చెప్పాడు. అందరూ కలిసి తోటలోకి వెళ్ళారు.

సునందుడు ఎప్పటిలా చెట్టుకు ఏడడుగుల దూరంలో నిలబడి మంత్రం పఠించబోయాడు. కాని, ఎంతకూ అది స్ఫురణకు రాలేదు. తరవాత ఎంత ప్రయత్నించినా మంత్రం జ్ఞాపకం రాకపోయేసరికి, తను గురువాజ్ఞ తప్పడంవల్ల, మంత్రం పూర్తిగా మర్చిపోవడం జరిగిందని తెలుసుకున్నాడు.

ఆశ్చర్యపోతూ చూస్తున్న రాజుతో, సునందుడు తాను గురువాజ్ఞను ధిక్కరించడంవల్ల మంత్ర పటిమ పోగొట్టుకున్నానని చెప్పి, విచారంగా ఇంటికి వెళ్ళిపోయాడు.





విష్ణు కథ

కృష్ణుడు రథాన్ని రణరంగం మధ్యలో నిలిపాడు.

అర్జునుడు యుద్ధసన్నద్ధులైన తాతలను, తండ్రులను, గురువులను, బంధుమిత్రులను చూసి చింతాక్రాంతుడై రథం దిగి, ధనుస్సును, తూణీరాలను నేలను పడవేసి చతికిలబడుతూ, "రాజ్యమూ వద్దు, యుద్ధమూ వద్దు, ఎవ్వరినీ ఎదుర్కోలేను, ఎవ్వరి చావునూ చూడలేను!" అన్నాడు.

అప్పుడు కృష్ణుడు చిరుదరహాసం చేసి, అతని ముందుకు వచ్చి, "అర్జునా! యుద్ధరంగానికి వచ్చి, అవివేకంలో పడి ఇలా అస్త్రసన్యాసం చేయడం నీకు ఉచితమైనది కాదు.

కర్తవ్యాన్ని కాలం ఎప్పుడూ ప్రబోధిస్తూనే ఉంటుంది. కర్తవ్యనిర్వహణకు మించిన ధర్మం గాని, యోగం గాని లేదు.

నరుడు నిమిత్తమాత్రుడు, నడిపించేవాడు నారాయణుడు. నరుడూ, నారాయణుడూ ఒకటే!

అధర్మాన్ని ఎదుర్కొని న్యాయం కోసం పోరాటం సాగించి మంచికి విజయాన్ని సాధించి, చెడును నిర్మూలించడానికి నరుడు నారాయణుడి సాధనం.

ఈ విశ్వమంతా నిత్యసంఘర్షణతో పరిణామాన్ని పొందుతూ సాధురక్షణ, దుష్టశిక్షణ, ధర్మసంస్థాపన జరుగుతూ ఉంటుంది. అందుకోసమే భగవంతుడు యుగయుగమూ అవతరిస్తుంటాడు. ఆ భగవదవతారంగా నన్ను గ్రహించుకొని నేను చెప్పింది చెయ్యి! ఫలాన్ని నాకు వదులు! నీ విధిని నువ్వు చెయ్యి! లే! ఆయుధాలు తీసుకో! కర్మవీరుడవై స్వధర్మపాలన చెయ్యి!" అని చెపుతూ, విశ్వవిరాట్

19. భగవద్గీత



స్వరూ పాన్ని చూ పించాడు . సి ష్టి, స్థితి, లయా లు చక్రభ్రవు ణంగా చరుబది, చచ్చేది, కర్తకర్మక్రియ లు ఒకటిగా కనిపించాయి . కాలం విరాట స్వరూపుడైన భగవంతు డి ఉనికిగా అర్థవు య్యిది.

అర్జున డికి సిందేహానివ త్తి అయ్యి , విచారం తొలగింది. క ష్ణుడు నన్ను నడిపిస్తున్నాడు అని తప్పి పేర్ర భావన లేకుండా గాండీవాన్ని ఎత్తి తూ ణీరాల్ని ధరించి బాణం తీశాడు .

వు హాసింగ్రావు ం జరిగింది. పాండవులు గెలిచారు. నాడు రాయబారంలో కృష్ణుడు పలికినదంతా నిజమైంది. భీముడి ప్రతిజ్ఞలు తీరాయి . ద్రౌపది కొప్పివు డి వేసు కొంది.

అభివు న్యుడిగా కాలనేవు వీరస్వర్గం అలంకరించాడు . కర్ణుడి సిహి స్రకవచు డి అంశ శిమ్మణ్ణి చేరింది. నరనారాయ ణు లు కృష్ణార్జునులైన పని నెరవేరింది. క ష్ణుడిగా అవతరించి భూ భారం తగ్గిస్తానని భూ దేవికి విష్ణు మాటూ టిచ్చినట్టే జరిగింది.

అశ్వత్థావు అపాండవం చేయా లని విడి చిన అస్త్రప్రిభావం వల్ల ఉత్తర ఊపిరి లేని పిల్లవాణ్ణి ప్రసవించింది. క ష్ణుడు తన పాదంతో శిశు వును నొక్కి పరీ ించి శ్వాసి ఆడించాడు . పరీ ితు డు అనేవారు న అతడు పాండవ వంశాంకురంగా దక్కాడు .

ధ తరాష్ట్రుడు భీవు ణ్ణి శ్లాఘి స్తూ కౌగ లించు కుంటానన్నాడు . క ష్ణుడు భీవు డి బదు లు గా ఉక్కు విగ్రహాన్ని పేట్టించాడు . ధ తరాష్ట్రుడి గాఢాలింగనంలో అది వు క్క వు క్కలైపోయి ంది.


గాంధారి క ష్ణుడితో, ''కౌరవుల్లాగే, నీ యా దవకులం అంతరిస్తుంది!'' అని మిత్ర శోకంతో శపిస్తున్నట్టుగా అన్నది.

క ష్ణుడు నవ్వి, ''గాంధారీ వు హాసాధ్వీ! అలాగే జరు గు తుంది. విధినిర్ణయ వు ం వు ందు గా నీ నోట వచ్చింది. అంతే!'' అన్నాడు .

పాండవులకూ, ద్రౌపదికీ పుట్టిన కువూ రు లైన ఉపపాండవులైదు గు ర్నీ నిద్రిస్తున్న వారిని నరికి చంపి న అశ్వత్థావు ను క ష్ణా ర్జును లు రథానికి కట్టి తెచ్చి ద్రౌపది వు ందు పేట్టారు .

''బాయివు స బత్రు కు బత్రు కుతూ ఉండు ! నీకదే శి ''!'' అని ద్రౌపది అన్నది.

అశ్వత్థావు శిరోవు ణిని ఊడలాగించి వదిలి పేట్టించాడు క ష్ణుడు . శిరోవు ణి పోగానే అశ్వ త్థామ మహారోగగ్రస్తుడై ఎవరికీ కనుపడకుండా ఎటో పోయా డు .



అంపిశయ్యపైఉత్తరాయ ణానికి నిరీ క్షిస్తున్న భీష్ముడు ధర్మరాజుకు రాజధర్మాలను, ధర్మసూక్ష్మాలను వివరించి, కృష్ణుడిని అనేక విధాలుగా స్తుతించి ఉత్తరాయణకాలం రాగానే ఇచ్ఛామరణంగా పిరుపిదించి మరు మాలను చేర్చుకున్నారు. భీష్ముడు దివంగతుడైన ఏకాదశి భీష్మ ఏకాదశిగాఖ్యాతి పొందింది.

ధర్మరాజుకు పట్టాభిషేకం జరిగింది. కృష్ణుడు హస్తినాపురం నుంచి ద్వారకకు పయనమయ్యాడు.

ధర్మరాజు అశ్వమేధయాగ సన్నాహాలు ప్రారంభించాడు.

అక్కడ ద్వారకలో యాదవులు అదుపు పొజ్జులు లేని పొగరుతో ఎవరికివారే నాయకులయ్యారు.

భారతయుద్ధం ప్రారంభం కాకముందే బలరాముడు తీర్థయాత్రలకని ద్వారకను విడిచి వెళ్ళాడు.

కృష్ణుడూ, యాదవ వీరప్రముఖులూ కురుక్షేత్ర యుద్ధరంగంలో ఉండగా, కృష్ణ డంతటివాడు మావాడు అనే అతిశయంతో ద్వారకలోని యాదవులు వెర్రితలలు వేశారు.

సాంబుడికి గర్భవతి వేషం వేస్తుంచి, "ఈ బొట్టెకు కొడుకు పుడతాడు!" అని ఒక డంటే, మరొకడు, "ఆడపిల్ల పుడుతుం దిరా!" అని అంటూ ంటే, "కొడుకే పుడ తాడు!" "కూతురే పుడుతుంది!" అని అంతా గోలచేస్తూ ఆ దారినే వస్తూన్న విశ్వా మిత్రుడు, కణ్వుడు మొదలైన మహర్షులకు అడ్డునిలిచి, "స్వాములూ! ఈ అమ్మాకి ఏం బిడ్డపుడుతుందో సెలవీయండి!" అన్నారు.


మహర్షులకు కోపం వచ్చింది, "మందమతుల్లారా, వెర్రి యాదవుల్లారా! మీ యాదవుల్ని నిర్మూలించే ముసలం పుడుతుంది!" అని, వారిదారిని వారు వెళ్ళారు.

ఆ మాటలకు యాదవులు నిర్లక్ష్యంగా ఇకఇకా పకపకా నవ్వుతూ మరింతగా ఈసన చేశారు. తర్వాత సాంబుడి వేషం విప్పిసిరికి వజ్రతుల్యమైన చిన్న రోకలి వంటి ముసలం ఖంగున పడ్డది. యాదవులు తెల్లముఖాలు వేశారు. దిగులు పట్టుకుంది.

కృష్ణుడు ద్వారకకు రాగానే జరిగిందంతా చెప్పి ముసలాన్ని చూపించారు.

కృష్ణుడు ఆ ముసలాన్ని చూర్ణంగా అరగ దీసి పారపొయ్యమన్నాడు.

యాదవులు సముద్రతీరాన ముసలాన్ని అరగదీసీ, అరగదీసీ చివరకు మిగిలిన చిన్న ముక్కను సముద్రంలోకి విసిరి వేశారు. దాన్ని



ఒక చేప వు ంగింది. చేపను ఒక వేటగాడు పట్టాడు. చేపను కోయగా కనిపించిన మొన దేరిన వు సిలం వు క్కను తీసి బాణానికి తగిలించాడు .

వు సిలాన్ని అరగదీసిన చూ ర్ణం కొన్నా ళ్ళకు ఇసు కదిబ్బలపైవాడికత్తుల వంటి రెల్లుగడ్డిగా మొలిచి పొడమూగా లేచింది.

ఒకనాడు ద్వారకలోని యూ దవులందరూ సివు ద్రతీరం చేరి విలాసి వినోదాలతో తప్పి తాగి ఒకరినొకరు ఎత్తి పొడు పులతో, ధూషిణ లతో వ్యూ క ఉవు ్మడిగా కలహించారు . యూ దవవీరు లం, వీరత్వవే వూ సోవు ్మ- అంటూకైపెక్కి వాగుతూ ఎందుకు నరకాలో తెలీకుండా ఆవేశప్రిధాను ల్పై రెల్లుపొదలు పేరికి ఎవరు ఎవరో గు ర్తులేకుండా ఒకరి నొకరు నరు క్కొని, ఒక్కరు వు గలకుండా అంతా చచ్చారు .

సివు ద్రతీర జలాలు యూ దవుల రక్తంతో ఎర్రబారి పొయూ యి .

క ష్ణావతార తత్వాన్ని గ్రహి ంచి, పిరవు పురుషుడైన నారాయు ణు డే క ష్ణుడని ఎరిగి, సింసారబంధంలో పిడకుండా భాగవతోత్త వు డైన్ెవ్ యజీవనం గడు పుతు న్న క ష్ణుడి తవు ్మలందరిలో పిన్నవాడైన ఉద్ధవుడు వూ త్రం వు గిలాడు .

బలరావు డు జరిగిన దారు ణానికి వగచి విరక్తుడై అరణ్యంపట్టి, యోగమార్గంగా శరీ రాన్ని విడిచి శేషు డైవైకుంఠాన్ని చేరాడు .

ద్వారకానగరంలోని స్త్రీ బాల వ ధ్ధులం దర్నీ తరలించు కువెళ్ళవు ని కష్ణుడు అర్జును డికి కబు రు పింపాడు . ఏడు రోజుల్లో సివు ద్రు డిచ్చిన చోటు ను తిరిగి అప్పిగించవలసి ఉన్నది, సివు ద్రు డు ద్వారకను ఆక్రవు ించు కుంటాడు .

క ష్ణుడు ఉద్ధవుడికి అనేక పిరవూ ర్థాలూ , విశ్వప్రిక తితత్వాన్నీ, వేదాంత విషియూ లనూ ఉపిదేశించి తన విష్ణు స్వరూ పాన్ని చూ పి, తన అనంతరం ఉద్ధవుడు చేయ వలసినది చెప్పాడు.

యూ దవుల అంతంతో క ష్ణుడు అవత రించిన పిని పూ ర్తి అయ్యి ంది. భూ భారం పూ ర్తిగా తగ్గింది.

క ష్ణుడు బయ లు దేరి యు వు నా తీరం లోని వనం చేరి, దివ్యమైన మురళీగానం చేశాడు . వు రళీస్వరాలు పిలికే హి ందోళ, యు వు నా కళ్యాణి, దేవగాంధార రాగాలతో ప్రిక తి పిరవశించింది. యు వు న గంభీరంగా నిలిచింది.

తరువాత కృష్ణుడు ఒక చెట్టుచాటుగా ఆను కొని కాలిపైకాలు ఉంచి పాదాన్ని ఆడిస్తూ విశ్రవి ంచాడ్రు .

వ్రు సిలప్రుమొున బాణానికి తగిలించిన వేటగాడ్రు ఆవలి ఒడ్డు న్రు ంచి, చెట్టు చాటు న ఆడ్రు తూ న్న క ష్ణుడి పాదాన్ని ఏదో లేడి అని తలచి విల్లెక్కు పెట్టి వ్రు సిలపిూవ్రు న బాణాన్ని గ్ర రిచూ సీ దాని వీ దకు వేగంగా వదిలాడ్రు .


కృష్ణుని పాదానికి ముసలపు మొునలో తు గా నాటు కొని రక్తం బొటబొటా కారింది.

ధ్రు ర్వాస్రు డొకప్పుడు పాయ్రు సాన్ని తన వంటినిండా పై యు వు ని క ష్ణుడిని ఆదేశిం చాడ్రు . ధ్రు ర్వాస్రు డి శరీరానికంతకూ పాయ్రు సాన్ని పై సీ, క ష్ణుడ్రు పాదానికి పై యు డం వు రిచాడ్రు .

ధ్రు ర్వాస్రు డ్రు , ''క ష్ణా! పాదం న్రు ండి వూ త్రవే నీకు హాని జర్రు గ్ర తు ంది స్రు వూ !'' అని చెప్పాడు.

వేటగాడ్రు తాను కొట్టినదాన్ని ఎత్తుకు పాయ్వే ంద్రు కువచ్చాడ్రు . గాయ్రు ంతో ఆయూ సి పిడ్రు తు న్న క ష్ణుణ్ణి చూ సీ వలవలా ఏడ్రు స్తూ ంటే క ష్ణుడ్రు , ''నాయ్రు నా! న్రు వ్వూచింతిం చకు! రావూ వతారంలో న్రు వ్వూ అంగద్రు డివి. నీ తండ్రి వాలిని నేను చెట్టు చాటునుండి కొట్టిన దానికి పరిహారంగా ఇప్పుడు దెబ్బ తిన్నాన్రు . కర్మాన్రు బంధం తప్పిరానిది!'' అని చెప్పి రావ్రు డ్రు గా కనిపించాడ్రు .

వేటగాడికి పై ర్వస్మి తి కలిగి భక్తితో కన్నీలు వూ సీ అలాగే వెృ వ్రు రిచి రావ్రు ణ్ణి తలు స్తూ శరీరాన్ని విడిచి విష్ణుసాయ్రు జ్యాన్ని పొందాడ్రు .



కృష్ణుని సారథి దారుకుడు వెతుక్కుంటూ వచ్చి అయ్యో సిపిత్రు తు న్న క ష్ణి ణ్ణి చూ సీ బావురు వు న్నాడు . క ష్ణి డు దారు కుణ్ణి ఓదార్చి, "ద్వారకకు వెళ్ళి అందరికీ ద్వారకను విడిచి పేట్టవు ని చెప్పు. ఉద్ధవుడికీ, అక్రూరు డికీ నా అనుగ్రహాశీర్వాదాలు చెప్పు, అర్జును డికీ చెప్పు. అతడికి మనవాళ్ళందర్నీ తరలిం చుకు వెళ్ళమని తెలియచెయ్యి. శీఘ్రంగా వెళ్ళు!" అని ఆజ్ఞాపించాడు.

దారుకుడు వెళ్ళలేక వెళ్ళలేక, కన్నీరు కార్చు స్తూ నడిచాడు . క ష్ణి డు వు రళితీసీ ఆనుదంగా వు ధు రాతివు ధు రంగా వాయి ం చాడు . అది రాగం కాని రాగం, వు ధు రాతి వు ధు ర రాగం, వు ధు రాతివు ధు రం. వు రళీ నాదం ప్రణవనాదం ధ్వనించింది.

క ష్ణి డు లీలావూ న్ష షి విగ్రహాన్ని విడిచి విష్ణి మూ శేషితల్పాన్ని చేర్చ కున్నాడు .

యు వు నానదికి దు :ఖం పొంగిపొర్లు కు వచ్చింది. దాపిశమున్న ఆ వనవు ంతా జలంతో నిండిపోయి ంది. నిర్యాణం పొందిన క ష్ణి డిని యు వు న తనలో దాచు కుంది.

కృష్ణుడు నిర్యాణం చెందిన మరుక్షణం లోనే కలియు గం ప్రవేశించింది, కలిప్రభావం ప్రారంభమైంది.

ఉద్ధవుడు క ష్ణితత్వాన్నీ, భక్తినీ ప్రబోధం చేశాడు . క ష్ణి డు ఉద్ధవుడికి ఉపదేశించిన విషయా లన్నీ భగవద్గీతలో చేరాయి .

క ష్ణి డు లీలావూ న్ష షిమూ ర్తి, తనలోని విష్ణుదైవాంశను ఎరిగి, అవతరించిన ప్రయోజనం నెరవేరడానికి ఎటువంటి మార్గాలు అవసరమో తెలిసిన సర్వజ్ఞుడు, కార్యవాది. ఆదర్శాలకంటే దు ష్టశి ఽణ, శిష్టర ఽణ జరిగే కార్యాచరణ, వు ఖ్యంగా రాజ్యతంత్రం నెరపిన అవతారమూ ర్తి. లీలావూ త్రంగా వు న్ష ష్యుడిగా కనిపించడవే తప్పి, మా నవ సహజమైనకోరికలకు, అన్య బంధాలకు అంటకుండా రాగ ద్వేషాలకు అతీతుడై, తన్ను తాను ఎరిగిన వాడు గనకనే లీలావూ న్ష షి విగ్రహా డనిపించు కున్నాడు . క ష్ణావతార వు హాఫిలంగా భగవద్గీత చిరస్థాయి గా, గొప్ప ప్రవూ ణగ్రంథంగా నిలిచింది– అని సూ త్ర ధ క ష్ణావతార చరిత్ర వు గించాడు .





దయ్యం వదిలింది

వాణీ, వర్మలకు సంతానం లేదు. వాళ్ళు చాలా మంచివాళ్ళు. ఎదుటివాళ్ళకు సాయపడడంలో ఆనందం పొందేవారు. ఆ ఊళ్ళో వాళ్ళ మంచితనాన్ని గురించి చెప్పుకోనివారు లేరు.

ఒక రోజు రాత్రి పెద్దవర్షం పడుతున్నది. వర్మా, వాణీ భోజనానికి కూర్చోబోతుండగా ఎవరో దడదడా తలుపు తట్టారు. తలుపు తీసి చూస్తే, వర్షంలో తడిసి ముద్దయి ఉన్న యువదంపతులు కనిపించారు.

''పట్నానికని బయలుదేరి, వర్షంలో చిక్కుపడ్డాం. ఈ రాత్రికి మీ ఇంట ఉండనిస్తారా?'' అని వాళ్ళు అడిగారు.

''లోపలికి రండి,'' అంటూ వాణి వాళ్ళను ఆహ్వానించి, భోజనం పెట్టి, పడకలు ఏర్పాటు చేసింది.

వాళ్ళు తిన్నాక అన్నం కొద్దిగా మిగిలింది. దాన్ని వాణి తన భర్తను తినమన్నది. మళ్ళీ వండడానికి పిల్లలు లేమా ముద్దగా తడిసిపోయారు.

''ఇద్దరమూ చెరిసగమూ తిందాం,'' అని వర్మ పట్టుబట్టాడు.

ఇద్దరూ ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ చెరికాస్త తిని, పడుకున్నారు.

తెల్లవారి ఎవరో ఏడుస్తున్నట్టయి వాళ్ళు ఉలిక్కిపడి లేచారు. వీధి తలుపు తీసి ఉన్నది. గృహంలో రాత్రి వచ్చిన ఆడమనిషి కూర్చుని, వెక్కివెక్కి ఏడుస్తున్నది. వాణీ వర్మలు నిర్ఘాంతపోయి, ఆమె ఏడుపుకు కారణం ఏమిటని అడిగారు.

''నా కాపురం గంగపాలయింది! రాత్రి ఈ ఇంటికి రాకపోయి నా బాగుండేది. రాత్రి నా భర్త మీ ఆలూ మగల అన్యోన్యం చూసి, 'నువ్వు ఎన్నడైనా నన్ను ఈ ఇంటి ఇల్లాలి లాగా గౌరవించావా? ఎప్పుడైనా ప్రేమగా నాలుగు మాటలు మాట్లాడావా? భర్తను గౌరవించలేని భార్య నాకు దేనికి?' అని, ఎంత చెబుతున్నా వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు. మొండిమనిషి! మళ్ళీ తిరిగి రాడు.



ఇక నా బతుకేంగాను? ఏం చేయను? ఎక్కడి కని వెళ్ళను?'' అన్నది బెక్కుతూ.

ఆమె పేరు చంద్రమతి.

వర్మ ఆమె భర్తకోసం ఆత్రంగా ఊరంతా వెతికాడు. ఎక్కడా అతని జాడ లేదు.

''నాకు తెలుసు, ఆయన రాడు. నాకింకెవరూ లేరు. లోతులు నబావి చూసి దూకేస్తాను,'' అంటూ చంద్రమతి మళ్ళీ దీనంగా ఏడ్చింది.

ఆమె స్థితి చూసి భార్యాభర్తల మనసు కరిగిపోయింది. మగవాడి మంచితనం మీదనే ఆడదాని సుఖం ఆధారపడి ఉన్నది.

''నువ్వేమీ బాధపడకు. నీ భర్త మనసు మారి తిరిగి వచ్చేదాకా నువ్వూ ఇంటనే ఉండు,'' అన్నారు వాళ్ళు.


అది మొదలు చంద్రమతి వాళ్ళింట్లో మనిషిగానే ఉండిపోయింది. ఆమె చాలా మెత్తని మనిషిగా కనబడింది. రాత్రి వంట ఆమె చేసేది.

నెల రోజులు గడిచాయి. వర్మకు చిన్ననాటి స్నేహితుడు మురారి, నాలుగు రోజులు ఉండిపోవటానికి వచ్చాడు. అతడు రెండు, మూడు నెలల కొకసారి అలా వస్తూంటాడు. కిందటి సారి వచ్చినప్పుడు చంద్రమతి లేదు. అతడు ఆమె విషయమంతా వర్మ నుంచి తెలుసుకున్నాడు. ఆ రాత్రి అందరికి చంద్రమతే వడ్డించింది. భోజనం అయ్యాక మురారి వసారాలో మంచం వేసుకుని పడుకున్నాడు.

కాని అతనికి చాలా సేపటిదాకా నిద్రపట్టలేదు. అర్ధరాత్రి వేళ నిద్రపట్టబోతూ ఉండగా ఏదో అలికిడి అయి, మెలుకువ వచ్చింది. చంద్రమతి చేతిలో దీపం పట్టుకుని, చిన్నగా వంటింటి తలుపు తీస్తున్నది! వంటింటి అవతలి కిటికీని ఎవరో మెల్లగా తట్టినట్టు వినిపించింది.

మురారికి చంద్రమతి ప్రవర్తనా, కిటికీ చప్పుడూ అనుమానం కలిగించాయి. ఆమె వంట గదిలోకి వెళ్ళగానే అతను చప్పున లేచి, చిన్న కిటికీలో నుంచి వంటగదిలోకి చూశాడు. చంద్రమతి ఒక గిన్నెలో అన్నమూ, కూరా, మిఠాయి, పెరుగూ అమర్చి, కిటికీలో నుంచి లోపలికి వచ్చిన చేతులకు జాగ్రత్తగా అందించింది.

''ఇంకా ఎన్నాళ్ళు ఈ అర్ధరాత్రి భోజనాలు? ఎలాగో ఇనపపెట్టెలో డబ్బు చిక్కించుకుని త్వరగా వచ్చెయ్యి,'' అన్నాడు అవతలి మనిషి. చీకటిలో ఉన్న కారణంచేత ఆ మనిషి మురారికి కనిపించలేదు.



"ఇప్పుడిప్పుడే వీళ్ళకు నా మీద నమ్మకం కలుగుతున్నది. త్వరలోనే ఇనప్పెట్టె తాళాలు నాకు అందుబాటులోకి వస్తాయి. కాస్త ఓపిక పట్టు," అన్నది చంద్రమతి.

"అమ్మ దొంగముండా! పైకి అమాయకంగా కనిపిస్తూ, మావాళ్ళ మంచితనాన్ని ఆసరాచేసుకుని, మొగుడితో కలిసి ఆడుతున్న నాటకం ఇదా? ఉండు, నీ ఆట కట్టిస్తాను!" అంటూ మురారి తనలో అనుకున్నాడు. అతను వెంటనే వెళ్ళి పడుకుని, చంద్రమతి గురించి వాణీ, వర్మలకు చెప్పి వాళ్ళ మనసు నొప్పించకుండా, వాళ్ళ ఇంటికి పట్టిన దయ్యాన్ని వదలగొట్టాలని నిశ్చయించుకున్నాడు.

మర్నాడు తెల్లవారుతూనే అతను చంద్రమతికి వినిపించేలా వర్మతో, "బాబోయ్, రాత్రి నేను కన్నుమూస్తే ఒట్టు. ఈ ఇంట్లో దయ్యం చేరినట్టున్నది. రాత్రంతా గజ్జెల చప్పుడు! నేను తూర్పుగా వేసుకున్న మంచం పడమటివైపుకు ఈడ్చుకుపోయింది. కిటికీలో పెట్టిన మంచినీళ్ళ చెంబు మంచం కింద ఉన్నది. నేను కాబట్టి బతికి బయటపడ్డాను. మరొకరైతే, హరీ అనేవాళ్ళు," అన్నాడు.

వాణీ, వర్మా ఈ మాట విని హడలిపోయి, "అయితే భూతవైద్యుణ్ణి పిలుద్దాం," అన్నారు.

"మీరేమీ కంగారుపడకండి, ఎటువంటి దయ్యాన్నయినా నేను వదలగొట్టగలను," అని మురారి వాళ్ళకు ధైర్యం చెప్పాడు.

మర్నాడు రాత్రి అతను బజారులో కొన్న గజ్జెలు పక్కన పెట్టుకొని, అప్పుడప్పుడు చప్పుడు చేయసాగాడు. తరవాత అతను తలగడను మంచంమీద నిలువుగా అమర్చి, వాటిమీద దుప్పటి కప్పి, పెరటివైపు వెళ్ళి, వంటింటి కిటికీ చప్పుడు చేశాడు.

చాలా సేపటికి ఎలాగో ధైర్యం చేసుకుని, చంద్రమతి వచ్చి, గిన్నెలో అన్నీ సర్ది, మురారి చేతులకు గిన్నెను అందించింది. మురారి చప్పున ఇంట్లోకి వచ్చి, ఆ గిన్నెను చంద్రమతి మంచం మీద పెట్టి, మంచాన్ని ఇంకో పక్కకు ఈడ్చేసి, ఏమీ ఎరగనట్టు తన మంచం మీద పడుకున్నాడు.

చంద్రమతి గిన్నె కోసం కొంతసేపు చూసి, కిటికీని సమీపించి, బయట తన భర్త జాడ కనబడక, వంటగది తలుపు మూసి, తన గదిలోకి వెళ్ళి, కెవ్వున కేక పెట్టింది. ఆ కేకకు వర్మా, వాణీ ఉలిక్కిపడి లేచి, చంద్రమతి దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చారు. అప్పుడే లేచినట్టుగా మురారి కూడా వచ్చాడు.

చంద్రమతి భయంతో, "దయ్యం ఉన్న మాట నిజమే! నాకూ గజ్జెల చప్పుడు వినిపించింది. ఆ వైపున ఉన్న మంచం ఈ వైపుకు వచ్చింది. వంటింటిలో ఉన్న ఈ గిన్నె నా మంచం మీదికి వచ్చింది," అన్నది.

"భయ పడకండి. త్వరలోనే ఈ దయ్యం భరతం పట్టుతాను," అన్నాడు మురారి. రెండు రోజులపాటు అతను రాత్రిళ్ళ గజ్జెల చప్పుడు చేస్తూనే ఉన్నాడు. అందుకే, తన భర్త వంటింటి కిటికీ చప్పుడు చేస్తున్నా చంద్రమతి గది విడిచి బయటికి రావటానికి భయపడింది.

మూడోరోజు రాత్రి మురారి బయటనే పొంచి చూడి, చంద్రమతి భర్త పెరటి దోవన రాబోతుండగా, తాను అదే దారిన వెళ్ళబోతున్న వాడిలాగా అతనికి ఎదురు నడుస్తూ, "నా చెల్లెలికి ఇంత ద్రోహం చేస్తాడా? నేను చూస్తాను!" అని తనలో తాను అనుకుంటున్నట్టుగా అన్నాడు.

చంద్రమతి భర్త బయటే నిలబడి, "ఏం జరిగిందండి?" అని అమాయకంగా అడిగాడు.

"ఇంకా ఏం జరగాలండీ? ఈ ఇంటాయన మా బావగారు, మా చెల్లెలికి పిల్లలు లేరు. ఈ ఇంట్లో ఎవరో మొగుడు వదిలేసిన మనిషి ఎలాగో చేరింది. ఇప్పుడు మా బావ ఆవిణ్ణి చేసుకుంటాడట! ఆవిడ కూడా అందుకు సిద్ధంగానే ఉన్నది!" అంటూ విసురుగా వెళ్ళిపోతున్నట్టు వెళ్ళిపోయి, వీధితోవన లోపలికివచ్చి, తనమంచం మీద పడుకుని నిద్రపోయాడు.

మురారి చెప్పినమాటమీద చంద్రమతి భర్తకు నమ్మకం కుదిరింది. ఎందుకంటే మూడు రోజులుగా అతనికి కిటికీ తెరవటం లేదు. తెల్లవారగానే అతను వచ్చి వర్మతో, "నేను బుద్ధి గడ్డితిని నా భార్యను ఇక్కడ వదిలి వెళ్ళాను. ఆమెను నాతో పంపెయ్యండి," అన్నాడు.

దయ్యం భయంతో హడలిపోతున్న చంద్రమతి తన మొగుడి వెంట సంతోషంగా వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళినందుకు ఇల్లు బోసిగా ఉన్నదని వాణీ, వర్మలు బాధపడుతూంటే, "దయ్యం వదిలిందని సంతోషించక బాధపడుతున్నారా?" అంటూ మురారి జరిగిన సంగతి వాళ్ళకు చెప్పి, వాళ్ళ వద్ద సెలవు పుచ్చుకుని వెళ్ళిపోయాడు.



25

వీరసింహుడూ, అమరసేనుడూ అర్ధరాత్రి సమయంలో శాంతిపురిలోని ప్రాచీన ఖజానా శిథిల భవనానికి చేరుకున్నారు. అక్కడి లోపలి గదులలో నిధులు కనిపించాయి. ఆదేసమయంలో విచిత్ర శబ్దంతో ఏదో రూపం కనిపించగానే, అది రాజుగారి ప్రేతాత్మ అని భయపడి, కాపలాకు ఇద్దరు భటులను ఏర్పాటు చేసి వెనుదిరిగారు.

ఆర్య

అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

చిత్రాలు:
గాంధి అయ్య












వసంతుడూ, ఆర్యా వెనక నుంచి వచ్చి కాపలా భటులను పట్టుకున్నారు.



ఇద్దరు అనుచరులు వచ్చి, భటులకు కొన్ని ఆకుల వాసన చూపి, వాళ్ళ నోట్లో పసరు చుక్కలు పిండారు.


వసంతుడు తాళ్ళు తెచ్చి భటుల చేతులను వెనక్కు లాగి బంధించాడు.
బండి రాగానే మనం వెళ్ళిపోదాం.
వీళ్ళకు ఇప్పుడిప్పుడే స్పృహ రాదు.


ఒక అనుచరుడు బండి తోలుకుని వచ్చాడు.


ఆహా! వచ్చేసింది. పెట్టెలను అందులోకి చేర్చండి.


అనుచరులు పెట్టెలను తీసుకెళ్ళి బండిలో పెట్టారు.


యువరాజా, రండి బండిలో కూర్చుందాం.
తెల్లవారగానే నేను ఆశ్రమానికి తిరిగి వెళ్ళాలి.


బట్టలలో, తలపాగాలలో దాచబడిన పెట్టెలతో బండి, వేగంగా ముందుకు సాగిపోయింది.


అరుణోదయం అవుతుండగా ఆర్య అక్కడి నుంచి ఆశ్రమానికి బయలుదేరాడు.
యువరాజా! నేను వెళ్ళి అమృతపురిలోని నా అనుచరులను కలుసుకుంటాను. నువ్వు మమ్మల్ని తిరిగి శాంతిపురికి నడిపించ వలసిన సమయం ఆసన్నమయింది.
తప్పకుండా వసంతా! త్వరలోనే నా పిలుపు అందుకోగలవు!


మరునాటి ఉదయం శిథిల భవనానికి తిరిగి వచ్చిన వీరసింహుడూ, అమరసేనుడూ దిగ్భ్రాంతి చెందారు.
నీ సైనికులు కాపలా కాచే లక్షణం ఇదేనా?
ప్రభూ! నేనే స్వయంగా కాపలా భటులను ఏర్పాటు చేశాను. ఏదో మత్తు ప్రభావానికి లోనయ్యారు.



ప్రభూ! సర్వం దోచుకు వెళ్ళారు. ఏ ఒక్క గదిలోనూ, ఒక్క పెట్టె కూడా కనిపించడం లేదు.
మనం రాత్రి చూసి వెళ్ళిన నిధినిక్షేపాలు ఇప్పుడు లేవేమో అని అనుమానంగా వుంది.


అమరసేనా! మనం రాత్రి ఇక్కడికి వచ్చినప్పుడు ఎవరో రహస్యంగా పసిగట్టి, మనం అటువెళ్ళగానే దోచుకుని వెళ్ళారన్న మాట. ఎవరై ఉంటారు?
భటులను లేపుతాను. వాళ్ళకు తెలిసి వుంటుంది.
ప్రభూ, వాళ్ళు ఇంకా మత్తులోనే ఉన్నారు.



మేమిక్కడికి వచ్చీ రాగానే, ఒక్కసారిగా నలుగురు మా మీద పడి పెడరెక్కలు విరిచికట్టారు!
సిగ్గులేక పోతేసరి! బాధ్యతను నెరవేర్చలేని దద్దమ్మలు!
అమరసేనా, ఇక వెళదాం. ఇంకా ఇక్కడ కాలాయాపన చేయడం వృథా!
ప్రభూ! బాణం! ఏదో సందేశం లాగున్నది.
ఇలా నాకివ్వు!
ఇదుగో! బాణం నా దుస్తులకు రాసుకు పోయింది!
రాజుగారి ఖజానాలోని నిధినిక్షేపాలు ప్రజలకు చెందినవి. వాటిని ప్రజల సంక్షేమం కోసమే ఉపయోగించాలి; యుద్ధం చేయడానికి కాదు.
ఇది నా ఆజ్ఞ, యువరాజు ఆర్య!
అమరసేనుడు - యువరాజు ఆర్యను గురించి సమాచారం సేకరించవచ్చునన్న ఆశతో మళ్ళీ భటుల దగ్గరికి వెళ్ళాడు.
ఎవడీ యువరాజు ఆర్య?
మిమ్మల్ని బంధించి మీ నోళ్ళను నొక్కిన వాడవడు?
-(ఇంకావుంది)

కుతుబ్‌మినార్



కుతు బ వు నార్ ప్రపంచంలోని గోపురాలన్నిటి లోకి నిర్దుష్టమైనదిగా భావింపబడుతున్నది. ఇది ఢిల్లీ నగరానికి ద ిణంగా 10, 11 వైళ్ళ దూ రంలో ఉన్నది. కుతు బు ద్దీన ఐబక్ (బానిసి వంశమిరాజు) ప్రి పూ ర్వ 1200 ప్రాంతంలో దీని నిర్మాణం ప్రారంభించాడ్రు. దీని ఎత్తు 238 అడు గు లు . ఇ ది ఐదు అంతస్తు ల కట్టడం. దీనిలో 378 మెట్లున్నాయి. అడు గు భాగంలో ఇది 47 అడు గు ల వు ందం కలిగి ఉన్నది.

దీనిని ఎర్రరాతితోనూ , చలవరాతితోనూ నిర్మించారు . అడు గు భాగం 20 పిలకల్లు కలది. ఒక పిలక వంపుతిరిగీ, వు రొక పిలక కోణం కలిగీ ఉంటు ంది. రెండవ అంతస్తు పిలకలన్నీ వంపుతిరిగే ఉంటాయి . వూ డవ అంతస్తు పలకలన్నీ కోణాలు గలవి. పైరెండు అంతస్తులూ పిలకల్లు లేకుండా ఉంటాయి . వీటిని ఫీరోజషా పునర్నిర్మించాడట.

ప్రతి అంతస్తు చుట్టూ ఒక విశాలమైన బాల్కనీ, అందమైన నగిషీలతోసహా ఏర్పాటయి ఉన్నది. కుతు బ వు నార్ పైభాగంలో ఒక శిఖరంలాటిది ఉండేదట. 1803లో కలిగిన భూ కంపం వూ లాన అది పిడిపోయ్యింది.

కుతు బ వు నార్ సిరసినే 4వ శతాబ్దంనాటి ఇను ప స్తంభం ఒకటి ఉన్నది. దీని వ్యాసం 16 అంగు ళాలు , ఎత్తు 23 అడుగుల 8 అంగుళాలు. దీనిపై చంద్రగుప్త విక్రమాదిత్యుడి కైవారాలు లిఖించి ఉన్నాయి .


విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

క్లోనింగ్ అంటే...


డాలీ అన్నాపేరు మనకందరికీ పరిచితమైనదే. అయి నా, వు నం ఇక్కడ చెబు తు న్న 'డాలీ' ఒక గొర్రెపిల్ల పేరు. నిజంగానే అపూర్వమైన ప్రత్యేక తను సంతరించుకున్న గొర్రెపిల్ల అది. ప్రపంచంలో క్లోనింగ్ ప్రక్రియ ద్వారా ప్రప్రథవు ంగా పుట్టిన జంతు మాఅది. అచ్చం తల్లిలాగే కనిపించే డాలీ, తల్లి కన్నా ఆరేళ్ళ చిన్నదే అయి నప్పటికీ దాని కవల జంటలా కనిపిస్తోంది. పైగా దానికి తండ్రి లేదు !

మన శరీరాలు అసంఖ్యాకమైన జీవకణాలతో తయారైనవని వు నకందరికీ తెలు స్తి . కణాల్లో ఎన డి ఏ రూ పంలో వు నకు సంబంధించిన సమా చారం నిండి వుంటుంది. దీనిని 'జెనెటిక్ కోడ్' అని అంటారు . ప్రతి జీవి కూడా ఇందు లోని సగం సమా చారం తండ్రి వు ంచీ, తక్కిన సగం సమా చారం తల్లి ను ంచీ పొందు తు ంది. క్లోనింగ్ విధానంలో శాస్త్రవేత్తలు , ఒక జంతు కణం ను ంచి డిఎన ఏను విడదీసి, దాన్ని వేరొక జంతు మాను ంచి సేకరించిన అండకణంలో ప్రవేశపెడతారు . అలా ప్రవేశపెట్టే ము ందు , గ్రహీత కణంలోని డి ఎన ఏను తొలగి స్తారు . డాలీ గొర్రెపిల్ల అ ాలా అలాగే రూ పొం దించబడింది!



మన పరిసరాలు :

జలాంతర్గత ప్రాణులు



నమ్మశక్యంకాక పోయి నప్పటికీ ఇది పచ్చి నిజం. సము ద్ర గర్భంలో నివసించే తిమి ంగిలాలు , సెల్స, డాల్ఫిన్లు మొదలైన ప్రాణులు సముద్రంలోని నీలం రంగు ను చూ డలేవూ

శిలాజాలను పరిశోధించి చరిత్ర పై ర్వయు గం జంతు మా గు రించీ, మొక్కల గు రించీ అధ్యయ నం చేసు శాస్త్రవేత్తలు - తొలిద శలో తిమి ంగిలాలు , డాల్ఫిన్లు, సెల్స మొదలైన జంతు మాలు , నీలం రంగు ను అద్దుకునే రాళ్ళ రప్పలు , బు రద ఇసు క నిండిన సము ద్ర తీర జలాలలో నివసించే వని అభిప్రాయ పడు తు న్నారు . అందు వల్ల ఆ జల చరాల కళ్ళు నీలంరంగు ను కాకుండా వు గతా వాటిని చూ డడానికే అలవాటు పడ్డాయ ట. వు న కళ్ళల్లో ఉండే 'కోన సెల్స' రంగు తో సహా వస్తు మా ఇతర వివరాలను చూ డడానికి దోహద పడతాయి . 'రాడ్ సెల్స' వెలు తు రు కు స్పందిస్తూ, సాధారణ వెలుగు వాటిని తప్పి వు గిలిన వివరాలను వేరు పరచి చూ డడానికి ఉపకరించమూడాల్ఫిన్లు నీలం రంగు ను చూడలేవన్న మాటే గాని, మనుషులకన్నా మెరు గైన చూసేశక్తిని కలిగి ఉన్నాయి .

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

తల్లికోడి నేర్పరితనం!

మీరు గుడ్ల మీద కూర్చోడానికి ప్రయత్నిస్తే ఏమవుతుంది? గుడ్లు కాస్తా పగిలిపోతాయి. తల్లి కోడి గుడ్లమీద కూర్చుని పొదుగుతుంది కదా? మరి, అవి ఎందుకు పగలడం లేదు? గుడ్ల ఆకారమే దానికి ముఖ్యకారణం.

గుడ్లు అమ్మేదుకాణాలలో, వాటిని అమర్చిన తీరు మీరు చూసి ఉంటారు. మొనదేలిన కొసలు పైకి చూస్తున్నట్టు అమర్చుతారు - తల్లికోళ్ళు కూడా చాలా జాగ్రత్తగా గుడ్ల మొనదేలిన కొసల మీదే కూర్చుని పొదుగుతాయి. అందువల్ల గుడ్లు పగలవు. ఒక వస్తువును, విరచాలన్నా, పగలగొట్టాలన్నా అది తయారైన పదార్థంతో పాటు, దాని ఆకారంకూడా చాలా ముఖ్యం. గుడ్లపెంకు చాలా పెళుసుగా ఉన్నప్పటికీ, దాని విలక్షణమైన ఆకారం అది పగిలిపోకుండా కాపాడుతుంది.



మన దేశం క్విజ్

విజ్ఞాన ప్రగతి

1. మనదేశం ప్రయోగించిన మొట్టమొదటి రాకెట్ పేరేమిటి? అది ఎక్కడి నుంచి ప్రయోగించబడింది?





2. వేగవంతమైన కంప్యూటర్‌ను తయారు చేసిన భారతీయ సంస్థ పేరేమిటి?

3. తన గణిత గ్రంథానికి తన కుమార్తె పేరు పెట్టిన భారతీయ గణిత శాస్త్రవేత్త ఎవరు?





4. మహావీరాచార్య ఎవరు? ఆయన రచించిన సుప్రసిద్ధ గ్రంథం ఏది?

(సమాధానాలు 70వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



SOURAA



NARAYANAMURTHY TATA

వ్యాఖ్యలను కాంపిటీషన్ విభాగంలో పేర్కొన రా సి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు సెప్టెంబర్ 2005 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.

ఫోటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600097.

అభినందనలు

మే నెల పోటీ ఫలితాలు

వై. గాయత్రి అనూరాధ
C/o. వై లక్ష్మీనారాయణ
12, జె. ఓ. క్వార్టర్స్
కె.టి. రోడ్, తిరుపతి - 517 501
చిత్తూరు జిల్లా (ఆం. ప్ర.)





మొదటి ఫోటో : సంగీతం ముంగిట్లో!
రెండవ ఫోటో : ప్రపంచమే అంగట్లో!!

సమాధానాలు :

1. రోహిణి - 75; నవంబర్ 1967న తుంబా నుంచి.
2. బాబా ఆటామిక్ రీసెర్చ్ సెంటర్, ముంబై
3. భాస్కరాచార్య లీలావతి గణితం.
4. 9వ శతాబ్దానికి చెందిన జైన గణిత శాస్త్రవేత్త. గణిత్ సార సంగ్రహ

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

ఎంత వృథా?



ఒకరోజు వీణ తల్లితో కలిసి తన తండ్రి ఆఫీసు సివిల్ పింలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌కు ఏదో కొనడానికి వెళ్ళింది. తిరిగి వచ్చేప్పుడు తండ్రి ఆఫీసుకు వెళ్ళి, ఆయన్ను చూసి వద్దామనుకున్నారు. ఆఫీసు దగ్గరికి వెళ్ళి అడిగితే, ఆయన ఏదో మీటింగ్‌లో ఉన్నారనీ, కాస్సేపట్లో రాగలరనీ తెలిసింది. అంత వరకు వీణ, ఆమె తల్లి ఆయన క్యాబిన్‌లోకి వెళ్ళి కూర్చుందామనుకుని లోపలికి నడిచారు.

ఆ గదిలో అడుగుపెట్టగానే వీణ అమితాశ్చర్యం చెందింది. సీట్లో నాన్నగారు లేకపోయినా ఏసీ ఆన్ చేసి ఉంది. ట్యూబ్ లైట్లు, టేబుల్ ల్యాంప్ వెలుగుతున్నాయి. సీలింగ్ ఫ్యాన్, పెడస్టల్ ఫ్యాన్ పోటీపడి తిరుగుతున్నాయి!

కొంతసేపటికి అక్కడికి వచ్చిన వీణ తండ్రి వాళ్ళను చూసి ఆశ్చర్యంతో నవ్వాడు. ‘‘నాన్నా, ఇంటి వద్ద గదినుంచి వెలుపలికి వెళ్ళేప్పుడు మీరు లైట్లు, ఫ్యాన్లు ఆఫ్ చేసి వెళతారు కదా? మరి మీ ఆఫీసులో అలాగే వదిలి వెళ్ళారేంటి? మీరు గదిలో లేకపోయినా ఏసీ ఆన్‌లో ఉంది. ఫ్యాన్లు తిరుగుతున్నాయి. లైట్లు వెలుగుతున్నాయి. బిల్లు వేరెవరో చెల్లిస్తున్నంత మాత్రాన విద్యుత్తును ఇలా వృథా చేయడం సబబేనా?’’ అని అడిగింది వీణ ఆత్రంగా.

వీణ ప్రశ్న చెంపదెబ్బలా తగిలింది ఆమె తండ్రికి. ‘‘పసిబిడ్డ అయినప్పటికీ ఎంత సవ్యంగా ఆలోచిస్తోంది? ఇన్నాళ్ళూ మూసుకుపోయిన నా కళ్ళు తెరిపించింది,’’ అనుకున్నాడు మనసులో. ‘‘చాలా థాంక్స్ వీణా. ఇకపై నీ సలహాను తప్పక గుర్తుంచుకుంటాను. ఇంట్లోనే కాదు; ఆఫీసులో కూడా వెలుపలికి వెళ్ళేప్పుడు ఏసీ, ఫ్యాన్లు, లైట్లు, ఆఫ్ చేసి మరీ వెళతాను. ఎక్కడైనా సరే, విద్యుత్తును వృథా చేయడం నేరమే మరి,’’ అన్నాడు వీణ తండ్రి ఆమెతో మెచ్చుకోలుగా.

CHANDAMAMA (TELUGU) JULY 2005
REGD NO. TN/PMG(CCR)-590/03-05
REGD. WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO.1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO.373/03-05 FOREIGN - WPP NO.374/03-05